teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 263 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 28 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## ఫిబ్రవరి 1న సమర్పించనున్న కేంద్ర బడ్జెట్ 2025-26



న్యూ ఢిల్లీ, జనవరి 27 (తీన్మార్ న్యూస్): కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వచ్చే నెల 1వ తేదీన 2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. రాబోయే బడ్జెట్ దేశీయ మరియు ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతలను మరియు ఆర్థిక వ్యూహాలను ఆవిష్కరించడానికి అంచనా వేయబడింది. నిపుణులు మరియు ప్రజలు ఈసారి దేశంలో పటిష్టమైన మౌలిక సదుపాయాలను మరియు ఉత్పాదక పర్యావరణ వ్యవస్థను నిర్మించడం ద్వారా వృద్ధి, ఉద్యోగాల కల్పన మరియు ఆర్థిక వివేకంపై దృష్టి సారిస్తుందని భావిస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ప్రత్యేక సిరీస్‌లో, ఆకాశవాణి న్యూస్ నిపుణులు మరియు ప్రజల అంచనాలను తీసుకువస్తోంది. ఆకాశవాణి న్యూస్‌తో మాట్లాడుతూ వ్యవసాయ స్టార్టప్ వ్యవస్థాపకుడు యూసుఫ్ రఫీక్ తన అంచనాలను పంచుకున్నారు. సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల ధ్రువీకరణపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.



02

### వన్ నేషన్.. వన్ ఎలక్షన్ పై చర్చకు యువతను కోరిన ప్రధాని

వేగానికి బహుళ ఎన్నికలు అడ్డుపడుతున్నాయ్



02

### సరస్వతీ నది పుష్కరాల ఏర్పాట్లకు మంత్రి సురేఖ ఆదేశాలు

ఈ మేరకు రూ.25 కోట్ల విడుదల చేసిన దేవాదాయశాఖ



## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై

# హైకోర్టులో పిటిషన్

### ప్రారంభించిన మరుసటి రోజే పిటిషన్

- నాలుగు వారాల్లో నిర్ణయం తెలపాలని ఆదేశించిన హైకోర్ట్
- ఈ మేరకు సీఎస్ కు ఉత్తర్వులు జారీ
- పట్టణ రైతు కూలీలపై "వివక్ష" పిటిషనర్ పిటిషన్

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం గ్రామీణ రైతు కూలీల ఆర్థిక స్థితిని మెరుగుపరచే లక్ష్యంతో ప్రారంభించబడింది. అయితే, ఈ పథకం అమలులో కొన్ని సమస్యలు తలెత్తడంతో, హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయబడింది. దీనిపై పై తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో విచారణ జరగగా ప్రభుత్వానికి న్యాయపరమైన, సమానత్వానికి సంబంధించి నిర్ణయం పై సమాధానానికి ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

02

## కేటీఆర్‌కు ఆవేశం ఎక్కువ ఆలోచన తక్కువ

### ఒక్క గ్రామానికే పథకాల పరిమితం అన్నట్లుగా భ్రమలో ఉన్నారు

### కేటీఆర్ వాఖ్యలపై మండిపడ్డ మంత్రి సీతక్క



కేటీఆర్‌కు ఆవేశం ఎక్కువ ఆలోచన తక్కువని, ఒక్క గ్రామానికే కొత్త పథకాలను పరిమితం చేసినట్లుగా భ్రమపడుతున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. పథకాలు రాని గ్రామాలు రణరంగంగా మారుతాయన్న కేటీఆర్ వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా నూతన పథకాలతో గ్రామాల్లో పండగ వాతావరణం కన్పిస్తుంటే కేటీఆర్ ఓర్వ లేకపోతున్నారని విమర్శించారు.

హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు నూతన పథకాలను విజయవంతంగా ప్రారంభిస్తే కేటీఆర్ తట్టుకోలేకపోతున్నారన్నారు. ఒక గ్రామంలో పథకాల అమలును లాంఛనంగా మొదలు పెట్టి ఇతర గ్రామాలకు విస్తరిస్తారన్న ఇంగిత జ్ఞానం లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మిగతా 2 లో



## థియేటర్లలోకి పిల్లల అనుమతిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

- 16 ఏళ్ల లోపు పిల్లల అనుమతిపై ఆంక్షలు
- టికెట్ల ధరలు, ప్రత్యేక షోలపై హైకోర్టు మరోసారి విచారణ

హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): సినిమా టికెట్ల ధరల పెంపు ప్రత్యేక షోల అనుమతిపై తెలంగాణ హైకోర్టు మరోసారి విచారించింది. విచారణ సందర్భంగా థియేటర్లలోకి చిన్నారుల అనుమతిపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. థియేటర్లలో

మిగతా 2 లో

## పద్మ అవార్డులపై మంత్రి బండి వాఖ్యలు

### రాజకీయంగా వాఖ్యలతో తీవ్ర దుమారం

### మంత్రి బండి కామెంట్లపై మండిపడుతున్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): పద్మ అవార్డులపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన కామెంట్లు తీవ్ర దుమారం రేపుతున్నాయి. తెలం గాణ ఉ ద్యమకారుడు, ప్రజాగాయకుడు గద్దర్ పేరు ప్రస్తావించి

మిగతా 2 లో






## ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు

### ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో హామీల అమలుకు డిమాండ్

తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, రెండు పీఆర్సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ. 2,700 కోట్ల చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం

మిగతా 2 లో



## రాష్ట్ర నీటి వాటా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి

### కేంద్రాన్ని కోరిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): గోదావరి నదీ జలాల్లో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాలను కాపాడేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల అనుమతుల సాధనలో విఫలమవ్వడంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం అవుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాల రక్షణ కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తక్షణ చొరవ

మిగతా 2 లో

## ప్రజా ప్రభుత్వంలో మరో రికార్డు

### నాలుగు పథకాల అమలులో 6,15,677 మంది అర్హులకు లబ్ధి

ప్రజా ప్రభుత్వం మరో రికార్డు నెలకొల్పింది. ఒకే రోజు నాలుగు సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రారంభించటంతో పాటు అక్కడికక్కడే 6,15,677 మంది అర్హులకు లబ్ధి కల్పించింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఆర్థిక శాఖ రూ.579 కోట్లు విడుదల చేసింది.




తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): లక్షలాది మంది రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాల్లో ఈ నిధులు జమ కావటంతో రాష్ట్రమంతటా ఆనందం వెల్లివిరిసింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన విధంగానే ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయి. తొలి

మిగతా 2 లో



## ప్రజల ఫిర్యాదులను నాలుగు వారాల్లో పరిష్కరించాలి

### లేదంటే స్వయంగా రంగంలోకి దిగి విచారిస్తా

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

.. వివరాలు 2లో



## నాగోబా జాతర ఉత్సవాలకు మంత్రి కొండ శుభాకాంక్షలు

### అత్యంత నిష్టతో ఆచరించే పూజా విధానం గొప్పది : మంత్రి

ఆదిలాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ఆదిమ గిరిజనుల ప్రాచీన సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే నాగోబా జాతర ఉత్సవాలకు ప్రారంభ సూచకంగా నిర్వహించే మహాపూజను పురస్కరించుకుని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. నాగోబా జాతరను పురస్కరించుకుని గిరిజనులు

మిగతా 2 లో

# ప్రభుత్వ విద్య సంస్థల్లో ఆహార నాణ్యత, భద్రతపై సిఫార్సులు

రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల్లో విస్తృత సందర్శనలు

దురదృష్టకరమైన సంఘటనల నేపథ్యంలో "నాణ్యతపై" శీర్షిక

సిఫార్సులను సీఎస్ కు సమర్పించిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి





హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఆహార భద్రత, నాణ్యతకు సంబంధించి జరిగిన దురదృష్టకరమైన సంఘటనల నేపథ్యంలో తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఐఏఎస్ (రిటైర్డ్) మరియు సభ్యులు (ప్రొ. విశ్వేశ్వరరావు, డా.చారకొ%శీ%ద వెంకటేశ్, జ్యోత్స్న శివారెడ్డి, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 33 జిల్లాలలోని వందల ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలు (గురుకులాలు) హాస్టళ్లు, కేజీబీవీలు, అంగన్వాడి సెంటర్లను సందర్శించి వివిధ వర్గాలతో విస్తృతమైన చర్చలు జరిపి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఆహార నాణ్యత, భద్రత, మౌలిక సదుపాయాలు, పారిశుధ్యానికి సంబంధించిన లోటుపాట్లను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వానికి ఇవ్వడానికి కమిషన్ ఒక నివేదిక రూపొందించడం జరిగింది. దీనిలో భాగంగా మధ్యాహ్న భోజన పథకం మరియు ప్రభుత్వ విద్య సంస్థలలో ఆహార నాణ్యత మరియు భద్రతపై సిఫార్సులు అనే శీర్షికతో సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి ఐఏఎస్ కి సమర్పించడం జరిగింది.

## కేటీఆర్‌కు ఆవేశం ఎక్కువ ఆలోచన తక్కువ

మొదటి పేజీ తరువాయి

అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ పథకాలు అర్హులందరికీ అందడం లేదా అని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవడమే కేటీఆర్ పని అని మండిపడ్డారు. బీఆర్ఎస్‌లాగా ఎన్నికల లబ్ధి కోసం తాము పథకాలు అమలు చేయడం లేదన్న విషయాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు. దళిత గిరిజన కుటుంబాలకు మూడెకరాల భూమి, అన్ని దళిత కుటుంబాలకు దళితబంధు, బీసీలకు బీసీబంధు, మైనారిటీలకు మైనారిటీ బంధు హామీని ఎంత మేర నెరవేర్చారని ప్రశ్నించారు. గత సీఎం కేవలం చింతమడకకే సీఎం అయినట్లు వ్యవహరించి ప్రతి ఇంటికి పది లక్షలు పంచి పెట్టారని మండిపడ్డారు. కానీ తమ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. గత పదేండ్లలో పేదల గృహనిర్మాణాన్ని విస్తరించి, కొత్త రేషన్ కార్డులను ఇవ్వకుండా, ఇప్పుడు మాయమాటలు చెబితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు.

## వన్ నేషన్.. వన్ ఎలక్షన్ పై చర్చకు యువతను కోరిన ప్రధాని

న్యూ ఢిల్లీ, జనవరి 27 (తీన్మార్ న్యూస్ ): వన్ నేషన్ వన్ ఎలక్షన్ కింద ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు, దీనిపై విస్తృతమైన చర్చలు జరపాలని యువతను కోరారు. దేశం కోసం చేస్తున్న పనుల వేగానికి, వేగానికి బహుళ ఎన్నికలు అడ్డుపడుతున్నాయని ఆయన అన్నారు. సోమవారం న్యూఢిల్లీలోని కరియప్ప పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వార్షిక నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) ర్యాలీకి ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సంవత్సరం ర్యాలీ యొక్క థీమ్ 'యువ శక్తి, విక్షిత్ భారత్' ఈ సందర్భంగా ప్రధాన మంత్రి మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో యువత చేస్తున్న కృషిని కొనియాడారు. దేశ యువత ప్రపంచ శ్రేయస్సు కోసం ఒక శక్తి అని మోదీ అన్నారు. గత పదేళ్లలో యువత లక్షా 50 వేలకు పైగా స్టార్టప్‌లను ప్రారంభించి ప్రపంచంలోని అగ్రశ్రేణి కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నాయని చెప్పారు. యువత ఎదుర్కొంటున్న అనేక అడ్డంకులను తొలగించి గత దశాబ్ద కాలంలో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ముద్రా యోజన, జాతీయ విద్యా విధానం, ఉపకార వేతనాలు సులువుగా పొందేందుకు యువత కొత్త శిఖరాలను సాధించేందుకు దోహదపడిందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని ప్రధాని ఉద్ఘాటించారు. దేశ వారసత్వాన్ని గౌరవించడం, నిజాయితీతో తమ విధులను నిర్వర్తించడం, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం పని చేయడం మరియు వలసవాద మనస్తత్వం యొక్క జాడలను తొలగించడం ద్వారా ప్రజలు పంచప్రాన్‌ను అనుసరించాలని ఆయన అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేయాలని మోదీ ప్రజలను కోరారు. ప్రస్తుతం జరుగుతున్న మహాకుంభాన్ని ప్రస్తావిస్తూ ప్రధాన మంత్రి, మహా కుంభంలో దేశ సమకత్వం కనిపిస్తోందని, మహా కుమిత్ ఐక్యతా మహా కుంభం అని అన్నారు. ఎన్‌సిసి క్యాడెట్‌ల సహకారాన్ని ప్రశంసిస్తూ, దేశ నిర్మాణం పట్ల ఎన్‌సిసి యువతకు నిరంతరం స్ఫూర్తినిస్తోందని ప్రధాన మంత్రి అన్నారు. 2014లో 14 లక్షల మంది ఉన్న క్యాడెట్ల సంఖ్య గత పదేళ్లలో 20 లక్షలకు చేరుకుందని, విపత్తు నిర్వహణ, క్రీడా కార్యకలాపాల్లో ఎన్‌సిసి క్యాడెట్లు కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ఈ సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, 800 మందికి పైగా క్యాడెట్‌ల సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు, ఇది దేశ నిర్మాణం పట్ల NCC యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది. ఈ ర్యాలీలో 18 స్నేహపూర్వక విదేశీ దేశాల నుండి 144 మంది యువ క్యాడెట్‌లు పాల్గొన్నారు.

## సరస్వతీ నది పుష్కరాల ఏర్పాట్లకు మంత్రి సురేఖ ఆదేశాలు

జయశంకర్ భూపాలపల్లి, జనవరి 27 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం క్షేత్రంలో ఈ ఏడాది మే 15 నుంచి 26 వరకు నిర్వహించనున్న సరస్వతీ నది పుష్కరాల ఏర్పాట్ల కోసం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దేవాదాయశాఖ రూ.25 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు దేవాదాయ శాఖ కమిషనర్ సోమవారం ఉత్వర్వులిచ్చారు. సరస్వతీ నది పుష్కరాలకు లక్షలాదిగా భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు, స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం తదితర పనులను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్‌లను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనులు చేపట్టి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని మంత్రి సురేఖ సూచించారు. రాష్ట్ర ఏర్పాటుకు పూర్వం 2013లో వచ్చిన సరస్వతీ నది పుష్కరాలను కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్వహించిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో గతంలో కంటే మిన్నగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా, అత్యంత వైభవోపేతంగా సరస్వతీ నది పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. కాగా, సరస్వతీ పుష్కరం అనేది సరస్వతి నదికి జరిగే పండుగ. ఇది సాధారణంగా ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. సరస్వతి నదిని త్రివేణి సంగమం( వద్ద ప్రవహించే "అంతర్వాహిని" (అదృశ్య నది)గా పరిగణిస్తారు. ఈ పుష్కరాన్ని బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారు. ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పాటు అయ్యాక.. మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే రావడం ఆసక్తిగా మారింది. అందుకే ఘనంగా నిర్వహించాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఈ పుష్కరాలకు కాళేశ్వరం ఆలయ ముఖ్య అర్చకులు ముహూర్తాన్ని నిర్ణయించి అందుకు సంబంధించిన లేఖను ప్రభుత్వానికి అందజేసినట్లు సమాచారం. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతుందని, మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందన్నారు. మే 15 నుంచి 26 వరకు పుష్కర కాలం ఉంటుందని వివరించారు. పుష్కరాల నిర్వహణ తేదీలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించారు.

## రాష్ట్ర నీటి వాటా కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు సాధించడంలో జరుగుతున్న జాప్యం, రాష్ట్రానికి జరుగుతున్న నష్టంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర హక్కులను కాపాడే చర్యలు చేపట్టడంలో కేంద్రం పూర్తి స్థాయి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం వల్ల తెలంగాణ సాగునీటి ప్రయోజనాలు హరించబడతాయని హరీశ్‌రావు అన్నారు. విభజన చట్టం ప్రకారం గోదావరి-కృష్ణా బోర్డుల అనుమతులు తప్పనిసరిగా ఉన్నా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు లేకుండా ప్రాజెక్టు చేపట్టడం చట్ట ఉల్లంఘించడమే అని స్పష్టం చేశారు. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రాజెక్టుకు నిధుల కోసం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రెండు లేఖలు రాయడం పట్ల హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రోజుకు 3 టీఎంసీలు ఎత్తిపోసే ప్రణాళికల అనుమతులు ఇంకా పెండింగ్‌లో ఉండటం శోచనీయమని అన్నారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు %ూాజ% అనుమతి రావడానికి కేంద్రం 6 నెలలుగా జాప్యం చేస్తోందని తెలిపారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ఎన్ఓసీ జారీపై కేంద్రం జోక్యం అవసరమని అభిప్రాయపడ్డారు.

## ప్రజల ఫిర్యాదులను "నాలుగు వారాల్లో" పరిష్కరించాలి

హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నాలుగు వారాల్లో పరిష్కరించాలని, లేదంటే తానే స్వయంగా రంగంలోకి దిగి విచారిస్తానని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ బుద్ధ భవన్లో హైడ్రా ప్రజావాణి కార్యక్రమం జరిగింది. కమిషనర్ రంగనాథ్ స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 78 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. చెరువులు, నాలాలు, రహదారులు, పార్కుల కబ్జాలకు సంబంధించి ఎక్కువగా ఫిర్యాదులు అందాయి. అమీన్‌పూర్ మండలం ఐలాపూర్ గ్రామం సర్వే నంబరు 119 నుంచి 220 వరకూ ఉన్న 408 ఎకరాల్లో అక్రమ అమ్మకాలు జరుగుతున్నాయని ఫిర్యాదు వచ్చింది.

## థియేటర్లలోకి పిల్లల అనుమతిపై "హైకోర్టు" కీలక వ్యాఖ్యలు



మొదటి పేజీ తరువాయి

16 ఏళ్ల లోపు పిల్లల అనుమతిపై ఆంక్షలు విధించింది. ఉదయం 11 లోపు షోలకు చిన్నారులను అనుమతించొద్దని థియేటర్ యాజమాన్యాలను ఆదేశించింది. వేళపాలలేని షోలకు పిల్లలు వెళ్లడం కరెక్ట్ కాదని పిటిషనర్ పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యంపైనా ప్రభావం పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పిటిషనర్ వాదనను కోర్టు ఏకీభవించింది. తదుపరి విచారణను వచ్చే నెల 22కు వాయిదా వేసింది. కాగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 సినిమా నుంచి టికెట్ల ధరల పెంపు, అదనపు షోల అంశం వివాదాస్పదంగా మారింది. ఈ అంశంపై పలువురు హైకోర్టు వరకూ వెళ్లడంతో ఇష్యూ సీరియస్ అయింది. ప్రత్యేక ప్రదర్శనలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుమతి ఇవ్వటంపై ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. బెనిఫిట్ షోలు రద్దు చేశామని ప్రకటించిన తర్వాత కూడా ప్రత్యేక షోలకు అనుమతులు ఇవ్వటం ఏంటని హైకోర్టు ప్రశ్నించింది. తెల్లవారుజామున షోలకు అనుమతిపై పునసమీక్షించాలంటూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తాను హైకోర్టు ఆదేశించింది. భారీ బడ్జెట్‌తో తీసి నిర్మాతలు ప్రేక్షకుల నుంచి డబ్బును వసూలు చేయాలనుకోవడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. పుష్ప-2 సినిమా విడుదల సందర్భంగా చోటు చేసుకున్న ప్రమాదం తర్వాత కూడా బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వడం కరెక్ట్ కాదని అభిప్రాయపడింది.

## ప్రజా ప్రభుత్వంలో మరో రికార్డు

మొదటి పేజీ తరువాయి

రోజునే లక్షలాది మంది ఈ సంక్షేమ పథకాలను అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపిక చేసిన 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఆయా గ్రామాల్లో ఉన్న రైతులకు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్థిక సాయాన్ని అప్పటికప్పుడే వారి ఖాతాల్లో జమ చేసింది. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేసింది. గూడు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించింది. రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న కుటుంబాలకు కొత్త కార్డులు జారీ చేసింది. పాత కార్డుల్లో అదనంగా సభ్యులను నమోదు ప్రక్రియను పూర్తి చేసింది. మొదటి రోజునే రాష్ట్ర ప్రభుత్వం రూ.569 కోట్ల రైతు భరోసా విడుదల చేసింది. మొత్తం 32 జిల్లాల్లో 563 గ్రామాలలో 4,41,911 మంది రైతులకు ఎకరానికి తొలి విడతగా రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించింది. ఒక్క రోజులోనే మొత్తం రూ.569 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసింది. మొదటి రోజునే 9,48,333 ఎకరాల విస్తీర్ణంలోని భూమికి రైతు భరోసాను చెల్లించింది. 26వ తేదీన బ్యాంకులకు సెలవు దినం కావటంతో 27వ తేదీ ఉదయం నుంచి ఈ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమయ్యాయి. తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఏడాదికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తోంది. మొదటి విడతగా రూ.6 వేలు చెల్లించింది. తొలి రోజున దాదాపు 18180 వేల వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఈ నగదు సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేసింది. ఈ పథకానికి తొలి రోజునే ఆర్థిక శాఖ రూ.10.91 కోట్లు విడుదల చేసింది. గత పదేండ్లుగా కొత్త రేషన్ కార్డులకు ఎదురుచూసిన తెలంగాణ ప్రజల నిరీక్షణ ఫలించింది. ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ ప్రారంభించింది. వీటితో పాటు పాత రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యుల పేర్లను నమోదు చేసింది. తొలి రోజున 531 గ్రామాల్లో 15,414 కొత్త కార్డులు ఇచ్చింది. వీటిలో 51,912 మంది కుటుంబ సభ్యులు లబ్ధి పొందారు. వీటితో పాటు అదనపు సభ్యులను చేర్చాలంటూ 1.02 లక్షల మంది కార్డుదారులు దరఖాస్తు చేసుకున్నారు. ఏళ్లకేళ్లుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించింది. ఇప్పటికే ఉన్న కార్డుల్లో అదనంగా 1,03,674 మంది కుటుంబ సభ్యులను నమోదు చేసింది. వచ్చే నెల నుంచి వీరికి రేషన్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయనుంది. గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో తొలి రోజునే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మొత్తం 72 వేల మంది పేదలకు ఇళ్ల పత్రాలను అందించింది.

పథకం.. లబ్ధిదారులు
రైతు భరోసా: 4,41,911
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా: 18,180
రేషన్ కార్డులు: 51,912 (పాత కార్డుల్లో సభ్యుల నమోదు 1,03,674)
ఇందిరమ్మ ఇండ్లు: 72,000

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై హైకోర్టులో పిటిషన్



తెలంగాణ బ్యూరో, జనవరి 27 (తీన్మార్ న్యూస్): రేవంత్ ప్రభుత్వం జనవరి 26న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించింది. ప్రారంభించిన మరుసటి రోజే ఈ పథకంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నారాయణపేటకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ అనే వ్యక్తి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని దాఖలు చేశారు.

**పిటిషన్ కారణాలు:**

పట్టణ రైతు కూలీల వివక్ష: ఈ పథకం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతు కూలీలకే పరిమితం చేయబడింది.

సమాన పనికి సమాన వేతనం: పిటిషనర్లు, రైతు కూలీలు ఎక్కడ ఉంటున్నా వారి పని ఒకటేనని, కాబట్టి అందరికీ సమానంగా ఈ పథకం వర్తించాలని వాదించారు.

సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధం: పిటిషనర్లు, ఈ నిర్ణయం సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని, అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

**హైకోర్టు తీర్పు:**

హైకోర్టు ఈ పిటిషన్‌పై విచారణ చేసి, ప్రభుత్వాన్ని నాలుగు వారాలలోగా తన నిర్ణయం తెలియజేయాలని ఆదేశించింది.

**ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు:**

పథకం పరిధి విస్తరణ: పట్టణాల్లో నివసిస్తున్న రైతు కూలీలను కూడా ఈ పథకంలో చేర్చాలి.

సమానత్వం: అందరి రైతు కూలీలకు సమానంగా ఈ పథకం వర్తించేలా చూడాలి. సుప్రీంకోర్టు తీర్పుల అమలు: సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా పథకాన్ని అమలు చేయాలి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అందరి రైతు కూలీలకు అందుబాటులో ఉండేలా చూడటం ప్రభుత్వం యొక్క బాధ్యత. ఈ పథకం అందరికీ సమానంగా వర్తించేలా చర్యలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం సామాజిక న్యాయానికి నిదర్శనంగా నిలుస్తుంది.

## పద్మ అవార్డులపై మంత్రి బండి వాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఆయన 'బరాబర్ ఇవ్వం' అని బండి సంజయ్ చేసిన కామెంట్లపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు. ఇప్పటికే ఎంపీ చామల కిరణ్ రెడ్డి, అద్దంకి దయాకర్ వంటి నేతలు స్పందించి విమర్శలు చేశారు. తాజాగా బండి కామెంట్లపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్, బీజేపీ నేతలకే పద్మ అవార్డులు ఇవ్వాలా? అని ప్రశ్నించారు. కేంద్రహోంశాఖా సహాయ మంత్రిగా ఉండి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరం అని అన్నారు. రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా యుద్ధ నౌకగా గద్దర్ పేరు చిరస్మరణీయమని తెలిపారు. మరోవైపు బండి సంజయ్ వ్యాఖ్యల ప్రభావంతో నాంపల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ కార్యకర్తలు బండి దిష్టిబొమ్మ దహనం చేశారు. బండితో పాటు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గాంధీభవన్ నుంచి బీజేపీ కార్యాలయం వైపు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా, పద్మ అవార్డుల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి సైతం అసహన వ్యక్తం చేశారు. గోరటి వెంకన్న, గద్దర్, జయధీర్ తిరుమలరావు, చుక్కా రామయ్య, అందెశ్రీ వంటి ప్రముఖుల పేర్లు కేంద్రానికి సిఫార్సు చేసినా పట్టించుకోలేదని మండిపడ్డారు. ఏపీకి 5 అవార్డులు ఇచ్చారని తెలంగాణకు నాలుగైనా ఇవ్వాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. పద్మ అవార్డుల విషయంలో చూపిన వివక్షపై కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. అయితే, సీఎం రేవంత్ వ్యాఖ్యలకు స్పందించిన బండి సంజయ్ గద్దర్‌కు ఇవ్వబోం అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆయన దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు తగులబెట్టారు.

## ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు

మొదటి పేజీ తరువాయి

ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే ఫిబ్రవరి 9వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఒక వేళ అదే కనుక జరిగితే వేలాది మంది ఆర్టీసీ కార్మికులు తమ ఉద్యోగాలను కోల్పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తామన్న ప్రతిపాదనను మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున కార్మిక సంఘాల నేతలు బస్ భవన్ వద్దకు చేరుకోవడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీగా మోహరించారు.

## నాగోబా జాతర ఉత్సవాలకు మంత్రి కొండ శుభాకాంక్షలు

మొదటి పేజీ తరువాయి

అత్యంత నిష్టతో ఆచరించే పూజా విధానం గొప్పదని మంత్రి అన్నారు. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 4 వరకు 8 రోజుల పాటు ఆదిలాబాద్ జిల్లా కేస్లాపూర్ లో నిర్వహించే ఆదిశేషుని నాగోబా జాతర దేశంలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతర కావడం తెలంగాణకు ప్రత్యేకతను తెచ్చిపెట్టిందని మంత్రి సురేఖ అన్నారు. దేశంలోని వేర్వేరు రాష్ట్రాల నుంచి జాతరకు తరలి వచ్చే గిరిజన భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. నాగోబా దయతో రాష్ట్రం పాడిపంటలతో వర్ధిల్లాలని, సదా శాంతి సౌభాగ్యాలు నెలకొనాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. కాగా, ములుగు జిల్లాలోని సమ్మక్క-సారక్క జాతర ఆదివాసీల తెగువకు ప్రతీకైతే ఆదిలాబాద్ జిల్లా లోని నాగోబా జాతర వారి సంస్కృతీ సంప్రదాయాలకు అద్దంపడుతుంది. ప్రతి ఏటా పుష్యమి నెలవంక రెండో రోజున చెకడ పేరిట నిర్వహించే ప్రచారంతో జాతర ప్రారంభమవుతుంది. పుష్యమి అమవాస్య అర్ధరాత్రి జరిపే మహాపూజతో ప్రజ్వలితమవుతుంది. అంతటి ప్రాశస్త్యం కలిగిన నాగోబా జాతర నిర్వహణకు ప్రభుత్వాలు అందించే తోడ్పాటు కీలకం. నేడు జనవరి 28న మహాపూజతో ఈ మహా జాతర ప్రారంభం కాబోతోంది. ఈరోజు రాత్రి నాగోబాకు మెస్రం వంశీయులు మహాపూజ చేయనున్నారు. ఈ నాగోబా జాతరకు తెలంగాణ ప్రభుత్వం భారీ ఏర్పాట్లు చేసింది. 600 మంది పోలీసులు 100 సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. నాగోబా జాతర సందర్భంగా భక్తులకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు చెప్పారు. దేశంలో రెండో అతి పెద్ద గిరిజన జాతరగా అభివర్ణించారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# కొండెక్కుతున్న చదువులు

దేశ విద్యావ్యవస్థకు సంబంధించి ఒక షాకింగ్ రిపోర్ట్ బయటకు వచ్చింది. విద్యా మంత్రిత్వ శాఖ యూడైస్ ప్లస్ నివేదిక 2023-24 పాఠశాలల కొరతను భారీగా నమోదు చేసింది. దేశవ్యాప్తంగా అడ్మిషన్ల సంఖ్య 37 లక్షల తగ్గుదల ఉంది. 2023-24 సంవత్సరం లో ఇంత తగ్గుదల సంభవించినప్పుడు ఏ సంవత్సరంలో గరిష్ట ప్రవేశాలు జరిగాయి. అసలు ఈ సారి ఎందుకు ఇంత పెద్ద మొత్తంలో అడ్మిషన్లు తగ్గాయో చూద్దాందేశంలో విద్యార్థుల సంఖ్య తగ్గడం విద్యా రంగానికి పెద్ద సవాలుగా మారుతోంది. యూడైస్ ప్లస్ నివేదిక 2023-24 నివేదిక వివిధ సామాజిక, ఆర్థిక కారణాలను హైలైట్ చేసింది. డేటా ప్రకారం, 2022-23లో విద్యార్థుల సంఖ్య 25.17 కోట్లుగా ఉండగా, 2023-24 నాటికి అది 24.80 కోట్లకు తగ్గింది. అంటే ఒక సంవత్సరంలో పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య 37 లక్షలు తగ్గింది.గణాంకాల ప్రకారం, పాఠశాలల్లో ప్రవేశం పొందే బాలురు, బాలికల సంఖ్య తక్కువగా ఉంది. నివేదిక ప్రకారం, 2023-24లో అడ్మిషన్ తీసుకునే విద్యార్థులలో 21 లక్షల మంది అబ్బాయిలు, 16 లక్షల మంది అమ్మాయిలు తగ్గారు. అందులో మైనారిటీ విద్యార్థులు దాదాపు 20 శాతం, ఇందులో 79.6 శాతం ముస్లింలు, 10 శాతం క్రైస్తవులు, 6.9 శాతం సిక్కులు, 2.2 శాతం బౌద్ధులు, 1.3 శాతం జైనులు, 0.1 శాతం పార్సీలు ఉన్నారు. 2023 సంవత్సరం నివేదిక విద్యార్థుల ప్రవేశం పరంగా మెరుగ్గా ఉంది. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం భారతీయ గ్రామాల్లో 98.4శాతం మంది పిల్లలు పాఠశాలకు వెళు న్నారు. 2018లో ఈ సంఖ్య 97.2శాతం. ఆ సంవత్సరం నివేదిక ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం పొందే విద్యార్థుల సంఖ్య తగ్గింది. అదే సమయంలో, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెరిగింది. కరోనా మహమ్మారి సమయంలో విద్య నాణ్యత క్షీణించిందని నివేదికలు సూచిస్తున్నాయి. వార్షిక విద్యా స్థితి నివేదిక 2022 ప్రకారం, ఆ సమయంలో ప్రైవేట్ , ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 31శాతం మంది పిల్లలు ప్రైవేట్ ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. ఈ విషయంలో బీహార్ ముందంజలో ఉంది, ఇక్కడ 71.5శాతం, పశ్చిమ బెంగాల్‌లో 74శాతం మంది పిల్లలు ట్యూషన్‌పై ఆధారపడి ఉన్నారు. అయితే, ఈ గణాంకాలు ఆ సమయంలో 616 జిల్లాల్లోని 19,060 గ్రామాల్లో 7 లక్షల మంది పిల్లలపై నిర్వహించిన సర్వే ఫలితాలు ఇవి. విద్యా హక్కు చట్టం 2009లోని సెక్షన్ 16 ప్రకారం ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో 8వ తరగతి వరకు ఏ విద్యార్థినీ కూడా అదే తరగతిలో మళ్ళీ కొనసాగించేందుకు లేదా పాఠశాల నుంచి తొలగించేందుకు వీలులేదు. దీనినే నో డిటెన్షన్ విధానం అంటారు. పరీక్షలలో ఉత్తీర్ణతతో సంబంధం లేకుండా విద్యార్థులు పై తరగతులకు వెడతారు. ప్రాథమిక స్థాయిలో పిల్లల ఎన్‌రోల్‌మెంట్ పెంచడం, ఆహ్లాదకరమైన అభ్యసనం, పరీక్షల పట్ల భయం తగ్గించడం, డ్రాప్ ఔట్స్ కాకుండా చూడటం నో డిటెన్షన్ పాలసీ ప్రధాన లక్ష్యాలు. అయితే ఈ విధానం వల్ల ఆశించిన ఫలితాలు రావడం లేదని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే, అసెర్ నివేదికలు తెలుస్తున్నాయి. విద్యార్థులలో అభ్యసన పట్ల శ్రద్ధ తగ్గిందని, ఫలితాలకు ప్రాధాన్యత లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించడం లేదని విమర్శకుల వాదన. అదే విధంగా 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్స్ అధికం అవుతున్నాయని వీరి విమర్శ. ప్రాథమిక స్థాయిలో 100 శాతం ఎన్‌రోల్‌మెంట్ ఉండగా, 9, 10 తరగతుల్లో డ్రాప్ ఔట్ శాతం 17గా ఉండటం గమనార్హం. నో డిటెన్షన్ విధానం వల్ల అభ్యసన సామర్థ్యాలు తగ్గుతున్నాయని, దానిని మార్చవలసిందిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విజ్ఞప్తులు అందాయి. దేశంలో 23 రాష్ట్రాలు డిటెన్షన్ విధానాన్ని తీసుకు రావాలని ప్రతిపాదించాయి. 2018లో విద్యా హక్కు చట్టానికి సవరణలు తెచ్చాక 16 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో డిటెన్షన్ విధానం అమలులోకి వచ్చింది. అయితే ఉభయ తెలుగు రాష్ట్రాలు నో డిటెన్షన్ విధానమే కొనసాగిస్తున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు ఏ నిర్ణయమూ తీసుకోలేదు. నూతన విధానం ప్రకారం 5, 8వ తరగతి విద్యార్థులు సంవత్సరాంతంలో నిర్వహించే పరీక్షల్లో ఖచ్చితంగా ఉత్తీర్ణులు కావాలి. ఉత్తీర్ణత సాధించని వారికి రెండు నెలల పాటు శిక్షణ అందించి, మళ్ళీ పరీక్ష నిర్వహిస్తారు. ఇందు కోసం ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రెండవసారి కూడా ఉత్తీర్ణత సాధించకుంటే అదే తరగతిలో కొనసాగిస్తారు. అదే తరగతిలో కొనసాగించినపుడు విద్యార్థి అభ్యసన లోపాలు గమనించి వాటిని పూర్తి చేసేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలి. 8వ తరగతి పూర్తి చేయకుండా ఏ విద్యార్థినీ బడిలో నుంచి తొలగించరాదని కేంద్ర ప్రభుత్వం గెజిట్‌లో పేర్కొంది. అందరికీ విద్య అందాలి, కానీ అదే సమయంలో విద్యార్థులు ఆశించిన సామర్థ్యాలు పొందేందుకు నూతన విధానం దోహద పడుతుందని, అభ్యసనలో వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించేందుకు ఈ విధానం ఉపయుక్తంగా ఉంటుందని కేంద్రం వాదన. కానీ డిటెన్షన్ విధానం తిరోగాత్మక చర్యగా విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రాథమిక విద్యకు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నాయని విద్యాహక్కు చట్టం ఉద్యమకారులు వాదిస్తున్నారు. డిటెన్షన్ విధానం వల్ల పిల్లల్లో పరీక్షల పట్ల భయం పెరిగే అవకాశం ఉంది. ఫెయిల్ అయిన విద్యార్థులు బడికి దూరమయ్యే ప్రమాదం ఉంది. వారిలో న్యూనతాభావం ఏర్పడు తుంది. మళ్ళీ అదే తరగతి చదవాల్సి రావటం వారిలో నిరాసక్తతను పెంచు తుంది. బాలకార్మికులు పెరిగే ప్రమాదం ఉంది. డిటెన్షన్‌ను అధిగమించేందుకు పరీక్షలలో అనైతిక విధానాలకు పాల్పడే అవకాశం ఉంది. ప్రాథమిక స్థాయిలో ఆహ్లాదంగా జరగాల్సిన అభ్యసనం ఆందోళనాయుతంగా ఉంటుంది. డిటెన్షన్ విద్యావిధానం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులపై, మొదటి తరం అభ్యాస కులపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణుల అభిప్రాయం. నో డిటెన్షన్ విధానంలో ఉన్న లోపాలను అధిగమించేందుకు విద్యా వ్యవస్థలో అవసరమైన మార్పులు తీసుకురావాలి. విద్యార్థుల అభ్యసనం, ఉపాధ్యాయుల బోధన అభివృద్ధిచెందేందుకు పర్యవేక్షణ ఉండాలి. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి. పరీక్షా విధానంలో సంస్కరణలు తీసుకురావాలి. నేర్చుకోవడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు ప్రోత్సాహం అందించకుండా, డిటెన్షన్ ద్వారా అవరోధాలు సృష్టించడంవారిని శాశ్వతంగా విద్యకు దూరం చేస్తుంది.

# క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఐశ్వర్య కి అభినందించిన మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



ఆత్మకూరు జనవరి 27 తీన్మార్ న్యూస్:-
అమరచింత పట్టణంలోని దేశాయి మురళీధర్ రెడ్డి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాష్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన క్రీడా పోటీల్లో కబడ్డీ క్రీడల్లో రాణించి అంగవైకల్యం ఉన్న క్రీడల్లో ప్రతిభ చాటిన ఐశ్వర్య కు అభినందించి శాలువాతో సన్మానించి ఫీల్డ్ బహుకరించి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి స్వతహాగా నగదును అందజేశారు ఈ సందర్భంగా దేశాయి ప్రకాష్ రెడ్డి సేవాసమితి అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థిని ఐశ్వర్య అంగవైకల్యం ఉన్న కబడ్డీ క్రీడల్లో ప్రతిభ చాటినందుకు మా సమితి నుండి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ విజయానికి అంగవైకల్యం అడ్డు కాదని ఆత్మవిశ్వాసంతో ప్రపంచంలో ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థిని క్రీడాకారులతో పాటు కృత్రిమ కాలుతో సహాయంతో అందరితో సమానంగా క్రీడల్లో రాణించిన విద్యార్థిని ఐశ్వర్య మరిన్ని ఉన్నతమైన జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణించాలని దివ్యంగురాలైన ఆమెను మా సేవా సమితి ప్రోత్సహించేందుకు ఎప్పుడు ముందుంటుందని అన్నారు అమరచింత పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఐశ్వర్య కు పట్టణ పుర ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయూబ్ మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ గంధం కళావతమ్మ అమరచింత మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 93 దరఖాస్తులు

- ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు
- అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలి
- సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 93 దరఖాస్తులు వచ్చాయని సంబంధిత శాఖ అధికారులు దరఖాస్తులు వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షల కొరకు అని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పోలీస్ శాఖ వారు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు నిర్వహించాలని సి ఆర్ పి సి సెక్షన్ ప్రకారం 144 సెక్షన్ అమలుపరచాలని జిరాక్స్ సెంటర్ లన్ని బంద్ చేయాలని అధికారులు తమ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆర్టీసీ వారు పరీక్షల సమయంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు 03 -02-2025 నుండి 22 -02-2025 వరకు ఇంటర్మీడియట్ థిరి పరీక్షలు 05-03-2025 నండి 25-03-2025 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మరియు 2:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, తీరి పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, కావున పరీక్ష సమయానికి అన్ని రోడ్లలో బస్సులను విద్యార్థులకు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నందు చదువుతున్న విద్యార్థుల కొరకు వారు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా సంక్షేమ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు ప్రాథమిక చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ శాఖ వారు నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు పరీక్ష కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరీక్ష కేంద్రాల వద్ద త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను అధికారులు అర్హులైన వారికి అందేలా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ పి రాంబాబు, డి ఆర్ డి ఓ వివి అప్పారావు, సిపిఓ ఎల్ కిషన్, ఎల్ డిఎం బాపూజీ, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డిటిడివో శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ అభివృద్ధి అధికారి లత ,బిసి అభివృద్ధి అధికారి అనసూయ, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి, డియమ్ మార్కెటింగ్ శర్మ జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అయోడిన్ లోపంతో ఆరోగ్య సమస్యలు

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్




మహబూబాబాద్ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): భారతదేశంలో, అయోడిన్ లోపం రుగ్మతలు మరియు అనారోగ్యకరమైన ఆహార పద్ధతులు ముఖ్యంగా పిల్లలు, యుక్తవయసులో గణనీయమైన ప్రజారోగ్య సవాళ్లను ఎదురుకోవడానికి ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ ఆవరణలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ కి ( ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్త లకు) రెండు రోజుల శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు అయోడిన్ లోపం, అనారోగ్యకరమైన ఆహారం పట్ల అవగాహనను పెంపొందించడంలో, నివారణ చర్యలను అనుసరించ డంలో ఈ శిక్షణ కార్యక్రమము ఎంతో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఇంటరాక్టివ్ సెషన్‌లు, ప్రాక్టికల్ టూల్స్ ద్వారా, శిక్షణ ఇవ్వడం ద్వారా కమ్యూనిటీలతో సన్నిహితంగా పనిచేసే వారి జ్ఞానం, వైఖరులు అభ్యాసాలను మెరుగుపరుస్తుందని, అయోడిన్ లోపం రుగ్మతలను ఎదుర్కోవడానికి మరియు ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులను ప్రోత్సహించడానికి ఫ్రంట్‌లైన్ వర్కర్ ల సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని, అయోడిన్ లోపం వలన గర్భిణీ స్త్రీలకు పిల్లలకు మరియు కౌమార దశలో ఉన్న వారి ఆరోగ్యాన్ని ఆందోళన కలిగిస్తుం దని, అయోడిన్ ఆహారంలో లేకపోవడం వలన గైటర్ క్రిటినిజం న్యూరో మోటర్ లోపాలు, శారీరక మరియు మెంటల్ రిటార్డేషన్ సంభవించునని, ముఖ్యంగా సూక్ష్మ పోషకాలు అధికంగా ఉండే ఆహారాలు తినాలని, సముద్ర ఆహారాలు చేపలు, గుడ్డు పాలు మాంసాహారం వంటి పాల ఉత్పత్తులు, బచ్చలి కూర మాంసం వంటి ఇనుము అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవాలని, విటమిన్ సి అధికంగా ఉండే ఉసరీ, జామ, నిమ్మ పండ్లను తీసుకోవాలని, పాలు, పెరుగు క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవా లని, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వారి వారి విధి నిర్వహణ లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యోమోమ, మెటర్నల్ చైల్డ్ హెల్త్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సారంగం, డాక్టర్ విజయకుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, డిస్టిక్ కో ఆర్డినేటర్ ప్రభాకర్, ఔట్రీచ్ వర్కర్ కవిత మంజుల, సునీత, క్రాంతి కుమార్, సరస్వతి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

## కదారి కళ్యాణి చీఫ్ బిజినెస్ అసోసియేట్ లీడర్ టాటా ఎ.ఐ.ఎ లైఫ్ ఇన్సూరెన్స్





హనుమకొండ, జనవరి 27 (తీన్మార్ న్యూస్): నేను మొదటిసారిగా రక్తదానం చేస్తున్నాను. మనం రక్తదానం చేయడం వల్ల ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన వాళ్ళమవుతాం. అలాగే మనం ఈ ఉరుకుల పరుగుల జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. మన లైఫ్ లో మన మీదే ఆధారపడే వాళ్ళు మనం దూరమైతే ఇబ్బందులు పడకూడదు అనుకుంటే మనకంటూ ఒక లైఫ్ ఇన్సూరెన్స్ అనేది ఈ రోజుల్లో తప్పనిసరిగా ఉండాల్సిందే. ఉంటే మన నిత్య జీవితంలో ఎలాంటి రిస్క్ జరిగిన ఇన్సూరెన్స్ అనేది భరోసాగా ఉంటుంది. రతన్ టాటా తన జీవితమంతా సేవే లక్ష్యంగా పనిచేశారు. తను సంపాదించిన ప్రతిదీ ఎంతోకొంత సమాజ సేవకే అంకితం చేశారు. టాటా ఏ. ఐ. ఎ లో లైఫ్ ఇన్సూరెన్స్ చేసుకోవడం వల్ల మన కుటుంబాలను మనం రక్షించుకున్న వాళ్ళం అవుతాం అని కదారి కళ్యాణి అన్నారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.



## ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్

ఆత్మకూరు జనవరి 27 తీన్మార్ న్యూస్:-
వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలపై వాహనదారులకు ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరూ వాహన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని మైనర్లు వాహనాలు నడపరాదని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఏఎస్ఐ రోశయ్య పోలీస్ శాఖ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐ శివకుమార్ ను శాలువాతో సత్కరించిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



ఆత్మకూర్ జనవరి 27 తీన్మార్ న్యూస్:-
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో సర్కిల్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్న సిఐ శివకుమార్ ను గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వనపర్తి జిల్లా కలెక్టర్ మరియు వనపర్తి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా అవార్డు అందుకున్న ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టీ.శివకుమార్. ఈ సందర్భంగా సోమవారం రోజు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి సీఐ శివకుమార్ ని శాలువాతో సత్కరించి వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల ముఖ్య నాయకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# నివాళులు అర్పించిన చల్లా ధర్మారెడ్డి



పరకాల, జనవరి 27 (తీన్మార్ న్యూస్): పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రేగూరి విజయపాల్ రెడ్డి తండ్రి రేగూరి వెంకట్ రెడ్డి ఈరోజు ఉదయం మరణించగా విషయం తెలిసిన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరకాలలోని వెంకట్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# గణతంత్ర అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



సూర్యాపేట, జనవరి 27 (తీన్మార్ న్యూస్): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవకులుగా కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్న నేరేడుచర్ల తహసీల్దార్ సురిగి సైదులు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టర్ చిక్కుల్ల నర్సయ్య లను హుజుర్నగర్ నియోజకవర్గ బీఆరెస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ సోమవారం పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావానికి నిదర్శమనమే ఈ అవార్డు లు అని కలెక్టర్ నుండి అవార్డు పొందడం పట్ల హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో ఎన్ఆర్ఐ ఒంటెద్దు పిచ్చిరెడ్డి, సామజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున, హేమ్లా నాయక్, మాలిగిరెడ్డి రాంరెడ్డి, దిప్లా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# టీజీవో డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): టీజీవో డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ. సోమవారం ఐడిఓసి కార్యక్రమంలో గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ డైరీని జిల్లా కలెక్టర్ రాహుల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రభుత్వ అధికారులు, టీజీవో సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, టీజీవో డైరీ ప్రతి సంవత్సరం అందుబాటులోకి తెస్తున్నారని, ఆర్గనైజేషన్ పనితీరు, కార్యక్రమాలను సమీక్షించడానికి, ఉద్యోగుల శ్రేయస్సు కోసం ఉపయోగపడే ముఖ్యమైన సాధనమని ఆయన పేర్కొన్నారు. డైరీలో ప్రభుత్వ నిర్ణయాలు, జీవోలు మరియు సమకాలీన అంశాలకు సంబంధించిన సమాచారం ప్రస్తావించ బడిందని ఆయన అన్నారు. టీజీవో ప్రతినిధులు, తమ సంఘం యొక్క అభివృద్ధి దిశగా జిల్లా



కలెక్టర్ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ల అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, టీజీవో అధ్యక్షులు శైలజ, ప్రధాన కార్యదర్శి అవినాష్, గెజిటెడ్ సంఘ నాయకులు నరేష్, మధుసూదన్, సునీత, మల్హార్ నాయక్, కుమార స్వామి, శ్రీనాథ్, విజయభాస్కర్, తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ పోస్టర్లను ఆవిష్కరించిన టాలీవుడ్ హీరో డాక్టర్.కిరణ్ కుమార్

### ఆర్టీఐ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లినపని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి



భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసు నూరి లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణితదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయుడికి అశ్రునివాళి అర్పించిన ఆత్మీయులు

### ఆత్మీయుణ్ణి కోల్పోయాము
### రాధాకృష్ణ శర్మ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

చిన్నకోడూర్, జనవరి 27 (తీన్మార్ న్యూస్): చిన్నకోడూరు మండలంలో నమూనా రామచంద్రం లేని లోటు కచ్చితంగా ఉ ంటుందని మంచి ఆత్మీయున్ని కోల్పోయామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ అన్నారు. రాముల రామచంద్రం దశదిన కార్యక్రమం సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ శర్మ, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రోజా శర్మ, మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్,మాజీ జెడ్పిటిసి ముక్కీస సత్యనారాయణ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ రైతుబంధు జిల్లా మాజీ డైరెక్టర్ మేడికాయల వెంకటేశం ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొండమ్ రవీందర్ రెడ్డి మాజీ సర్పంచులు రాజారెడ్డి రాజు దొర చుంచు ఎల్లయ్య లు పాల్గొని నివాళులర్పించి మాట్లాడుతూ నముండ్ల రామచంద్రంది దళిత కుటుంబమైనప్పటికీ అయన గొప్ప కుటుంబంలో జన్మించాడని ఆయన మొదటి నుండి మృదుస్వభావి అని అందరిని కూడా ఆత్మీయ బంధువులుగా చుట్టరికాలతో పలకరించేవాడని ఒక కాంట్రాక్టర్గా రాజకీయ నాయకునిగా జెడ్పిటిసి గా ఎంపీపీగా సర్పంచ్ గా ఎంపీటీసీగా సొసైటీ జిల్లా డైరెక్టర్గా అనేక పదవులను అభివృద్ధి చేసినప్పటికీ ఎలాంటి కల్మషం లేకుండా ప్రజలలో గొప్ప నాయకునిగా ఉంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి అత్యంత ఆప్తుడిగా అదే విధంగా మాజీ మంత్రి హరీష్



రావుకి కూడా ప్రస్తుతం ఎంతో ఆత్మీయుడిగా ఉన్న రామచంద్రం అకాల మరణం చెందడం అందరిని కలిసి వేసిందని మా గుండెలలో పెను భారాన్ని నింపిందని ఆయన లేని లోటు కచ్చితంగా మాలో ఉంటుందని ఆయన లేడు అనే విషయం నమ్మ సౌఖ్యం కానిదని వారన్నారు. అలాంటి వ్యక్తికి అందరం నివాళులర్పిస్తూ ఆయన ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ ఆ కుటుంబానికి మాజీ మంత్రి హరీష్ రావుతో పాటుగా మేము కూడా చేదోడు వాదోడుగా సపోర్ట్ చేస్తామని అన్నారు ఇట్టి కార్యక్రమంలో రాధాకృష్ణ శర్మ, రోజా శర్మ, మాజీ యంపిపి కూర మణిక్య రెడ్డి, కాముని శ్రీనివాస్, ముక్కీస సత్యనారాయణ రెడ్డి, కీసరి పాపయ్య, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, ముల్కల కనకరాజు, ఇట్టబోయిన శ్రీనివాస్, కొండం రవీందర్ రెడ్డి, పానుగంటి రమేష్, రాజారెడ్డి, రాజుదొర, సుంచ్చు ఎల్లం, మిట్టపల్లి గణేష్, సుంచ్చు రమేష్, పిన్నింట్టి అబ్బి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రాలను విడుదల చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఆత్మకూరు జనవరి 27 తీన్మార్ న్యూస్:-
వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శృతిలయ కల్చరల్ అకాడమీ ద్వారా వేసవి శిక్షణ శిబిరాలను ఏప్రిల్ 25 నుండి మే 25 వరకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి నుండి ఎనిమిదో తరగతి విద్యార్థులను ఎల్ లాజిక్ ఎల్ లాంగ్వేజ్ ఎల్ లైఫ్ స్కిల్ లలో మరియు కల్చరల్ కార్యక్రమాలలో 30 రోజులపాటు విద్యార్థులకు వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను అందజేస్తారు. ఈ వేసవి శిక్షణ శిబిరం యొక్క కరపత్రాలను సోమవారం రోజు మక్తల్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి కరపత్రాలను విడుదల చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయచూరు పరమేష్ పట్టణ అధ్యక్షులు నల్గొండ శ్రీనివాసులు మాజీ మండల అధ్యక్షులు



రహమతుల యూత్ కాంగ్రెస్ నాయకులు తులసిరాజ్ యాదవ్ వందేమాతరం ఫౌండేషన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ నారాయణపేట జిల్లా ఇన్చార్జ్ పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను అధికారులు త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి సమస్యల పరిష్కరించాలని కోరుతూ 127 దరఖాస్తులు కలెక్టర్ కు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వైవి గణేష్ ,ఆర్డీవోలు రాథోడ్ రమేష్ , డాక్టర్ నారాయణ,



డి ఆర్ డి ఓ మీనా శ్రీను సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ప్రజావాణికి 38 దరఖాస్తులు
- నాలుగు పథకాల అమలకు అధికారుల కృషి ప్రశంసనీయం
- గ్రామసభల నిర్వహణలో ప్రజల సహకారం పై హర్షం వ్యక్తం
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): పెండింగ్ లో ఉన్న ప్రజావాణి అర్జీలను వచ్చే వారంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 38 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అట్టి అర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 38 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 08 గృహ నిర్మాణ శాఖకు 07, పెన్షన్ 01, ఉపాధి కల్పనకు 02 ఇతర శాఖలకు సంబంధించినవి 20 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మక నాలుగు పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మరియు నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ విజయవంతంగా అమలు చేయడంలో భాగస్వాములైన గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు





ఉన్న ప్రభుత్వ యంత్రాంగం సేవలను అభినందనియమన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికకై ఈ నెల 16 నుండి 20 వ తేదీ వరకు క్షేత్రస్థాయి విచారణ, 21 నుండి 24 వరకు గ్రామసభలు నిర్వహణలో ప్రజల సహకారం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ప్రభుత్వ ఆశయం మేరకు ప్రతి ఒక్కరి ఉద్యోగి కృషి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలకు అందించడంలో స్ఫూర్తితో పనిచేయాలని ఆయన సూచించారు. సంక్షేమ కార్యక్రమాలకు లబ్ధిదారుల ఎంపిక నిరంతరం ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి అందచేయుటలో ఒక టీముగా ప్రతి ఒక్కరు ఐకమత్యంతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉద్యోగి సేవాకాలంలో పేదలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ప్రజల మన్ననలు పొందాలని, అదే ప్రతి ఉద్యోగికి ఆశీర్వాదమని తెలిపారు. ఫిబ్రవరి 12 నుండి 15 వరకు జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ చిన్న జాతరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి జాతర విజయవంతం చేయడానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రులలో తనిఖీలు

మహబూబాబాద్ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జి. మురళిధర్ మరియు ప్రోగ్రాం అధికారిడాక్టర్ సారంగం ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సత్య సాయి హాస్పిటల్, నిఖ్మ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ హాస్పిటల్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి హాస్పిటల్ లో వారు అంధించే సేవలకు తీసుకునే రుసుముల పట్టికను అందరికీ తెలిసే విదముగా ప్రదర్శించ లేనందులకు అంతేకాకుండా ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రముగా వుండడం మూలముగా, ఆసుపత్రి యజమాన్యం పైన ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తు నోటీసులు ఇవ్వడం జరిగింది. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, యాజమాన్యాలు విధిగా దరల పట్టికను ప్రదర్శించాలని, బయో మెడికల్ వేస్ట్ సర్టిఫికేట్, పొల్యూషన్ సర్టిఫికేట్ లు, ఆసుపత్రి లో పనిచేసే డాక్టర్ల పేర్లను బోర్డు పైన ప్రదర్శించాలని, సిబ్బందికి సంభందిచిన సర్టిఫికట్ లను విధిగా తనిఖీ అధికారులకు చూపించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. నిఖ్మా హెల్త్ కేర్ ఆసుపత్రి లో రికార్డుల నిర్వహణ సరిగా లేనందున నోటిస్ లు జారీ చేశారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా








గైనకాలజిస్టు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డులు, పెట్టాల్సిందిగా ఆదేశించారు. ఫామ్ -F ఏ రోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-F లు ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ తనికీలలో వైద్యాధికారి వెంట ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు కె.వి.రాజు, సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్లి లతో కలిసి ప్రజావాణిలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను పరిశీలించి, వెంటనే పరిష్కరించాలన్నారు. అదే విధంగా ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా సత్వరమే పూర్తిచేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. పాలకుర్తి మండలం, దుబ్బతండా గ్రామానికి చెందిన బానోత్ బుజ్జి, పాలకుర్తి రిజర్వాయర్ లో ముంపునకు గురైన తన పట్టా భూమి సర్వే నంబర్ 278లో 2 గుంటల భూమికి సంబంధించిన నష్ట పరిహార డబ్బులు ఇప్పించుట గురించి దరఖాస్తు చేశారు. జనగామ మండలం, ఎర్రగొల్లపహాడ్ గ్రామానికి చెందిన సబ్బని పాండు, తన 11 గుంటల భూమి పట్టా మార్పిడి కొరకు వినతిపత్రం సమర్పించనైనది. లింగాల ఘనపురం మండలం, జీడికల్ గ్రామానికి చెందిన కెంగర్ల అజయ్, 23-09-2024 రోజున ఎంసీహెచ్ లో ల్యాబ్ అటెండెంట్ గా దరఖాస్తు చేశారు. ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో మూడవ వ్యక్తిగా ఎంపికయ్యారు. కానీ తుది జాబితాలో పేరు రాలేదు. కావున ఈ విషయమై న్యాయం చేయగలరని కోరుతూ దరఖాస్తును సమర్పించినారు. జాఫర్గఢ్ మండలం, తీగారం గ్రామానికి చెందిన మండల గట్టుమల్లు, కొనుగోలు చేసిన తన భూమి సర్వే నంబర్ 361లోని 1-33 గుంటల భూమి, సర్వే నంబర్ 362లోని 0-20 గుంటల భూమిలో సాగు చేసుకుంటున్న భూమిని అక్రమంగా పట్టా చేసుకున్న వారి పేర్లను తొలగించి, తమ పేరు మీదకు పట్టా



ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేశారు. రఘునాథపల్లి మండలం, కన్నాయిపల్లి గ్రామానికి చెందిన పి. సోమిరెడ్డి, కరెంట్ బిల్లు సబ్సిడీ జీరో రావడం లేదు అంటూ అర్జీ ద్వారా కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా మొత్తం (42) దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి అలసత్వం తగదని, పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. అలాగే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టిజీవో ల డైరీ ని ఆవిష్కరించిన కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ 2025 డైరీ ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఐఏఎస్ ఆవిష్కరించారు. సోమవారం సాయంత్ర%శీ% టిజీవో భవన్లో జరిగిన కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలులో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. సంక్షేమ ఫలాలను పేదలకు అందించడం కోసం చిత్తశుద్ధితో, సమన్వయంతో పనిచేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు, హనుమకొండ జిల్లాను రాష్ట్రంలో ముందు వరుసలో ఉంచేందుకు అధికారులందరి సహకారం అందించా లన్నారు. జిల్లాలోని అధికారులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరిస్తానని తెలియజేసారు. టిజీవో భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. టిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఉన్న పెద్ద సంఘం తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అని అందులో అన్ని శాఖల అధికారులు ఉన్నారని, వారందరి సహకారం ప్రభుత్వం చేపట్టే అన్ని అభివృధి, సంక్షేమ పతకాలను జిల్లా కలెక్టర్ మార్గదర్శనం లో ప్రజలకు చేరవేసేందుకు టిజీవో అసోసియేషన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని తెలియజేసారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జిల్లాలోని అధికారులు ఏ ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల



సంఘం కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో సహకరిస్తామని, నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అధ్యక్షులు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గెజిటెడ్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్న కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య , అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన్ రావు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస రావు గారు, జిల్లా ఆర్టీవో రమేష్ రాథోడ్ గారు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శీను, సత్యనారాయణ రెడ్డి, రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు కోలా రాజేష్, కిరణ్మయి, అస్నాల శ్రీనివాస్, వరంగల్ జిల్లా కార్యదర్శి ఫణి కుమార్, జిల్లా అధికారులు, గెజిటెడ్ అధికారుల సంఘ సభ్యులు రఘుపతి రెడ్డి, చేతన్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 29 నుండి ఫిబ్రవరి 22 వరకు జరిగే ప్రాక్టికల్ పరీక్షలు మరియు మార్చి 5 నుంచి 25 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 10173 మంది రెండవ సంవత్సరం 10,062 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు జిల్లాలో 65 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12 వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు రెండు సెక్షన్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, మెడికల్ శిబిరాలు, ఆర్టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని , కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని




సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించ వద్దని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించి నూరు శాతం ఉత్తీర్ణతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. వెంకటేశ్వరరావు, కొత్తగూడెం ఏ ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, ఎగ్జామినేషన్ కోఆర్డినేటర్ అరవింద్ బాబు, జిల్లా అధికారులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుష్టి వ్యాధి పట్ల ప్రజల అవగాహన కలిగి ఉండాలి





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): కుష్టి వ్యాధి పట్ల ప్రజలు అవగాహన చొరవ చూపాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ సూచించారు జనవరి 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు పక్షం రోజులు కుష్టి వ్యాధి అవగాహన ఉద్యమం నిర్వహించాలని అన్నారు. సోమవారం నాడు డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ ఐడిఓసి జయశంకర్ భూపాలపల్లి నందు వైద్యాధికారులతో, నోడల్ పర్సన్స్ కు ప్రత్యేకంగా శిక్షణా శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం ప్రజలు కుష్టి వ్యాధి పట్ల అవగాహన కలిగి లక్షణాలు తొలిదశలోనే గుర్తించి స్వచ్ఛందంగా వైద్య సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు జనవరి 30 న జరిపే మహాత్మా గాంధీ వర్ధంతిని కుష్టివ్యాధి వ్యతిరేక దినంగా పాటిస్తామని ఆరోజున జిల్లాల్లో గ్రామాలలో నిర్వహించి గ్రామసభలలో ప్రజాప్రతి నిధులను ప్రజలను ముఖ్యంగా యువతను సమీకరించి వారితో కుష్టి వ్యాధి లక్షణాలు చికిత్స గురించి చర్చించి అందరితో ప్రతిజ్ఞ చేయించాలని వైద్యాధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు పర్యవేక్షణ సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆదేశించారు కుష్టు వ్యాధిని లక్షణాలు తొలి దశలను గుర్తించి కేవలం 6 నుండి 12 నెలల చికిత్స చేయడం వల్ల శారీరక అంగవైకల్యం బారిన పడకుండా చేయొచ్చని 230 వరకల్లా జయశంకర్ భూపాలపల్లి జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా చేయడంలో అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

# ఐవి హైస్పోర్ట్స్ ఫియస్తా 2024 - 25 ఆన్ వెల్ అవార్డులు..

## – కేంబ్రిడ్జ్ అకాడమిక్ అచీవ్మెంట్ అవార్డ్స్

కరీంనగర్ : నగరం నడి ఒడ్డున ఉన్న సీతారాంపుర్ పరిధిలోని ఐ వి హై పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల చైర్మన్ పసుల మహేష్ గారు, డైరెక్టర్ పసుల జయశ్రీ గారు, కో చైర్మన్ శ్రీ దాసరి శ్రీపాల్ రెడ్డి గారు, ప్రిన్సిపల్ కోల మాలతి గారి అధ్యక్షతన జరిగింది. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్నారులు గణేష కౌత్వం, శివతాండవం భరతనాట్యంతో కార్యక్రమం ముందుకు సాగింది. చైర్మన్ పసుల మహేష్ గారు, కోచెర్మన్ శ్రీపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. కేం బ్రిడ్జ్ యూనివర్సిటీ పాఠ్య ప్రణాళికను పాఠశాలలో ప్రవేశపెట్టామని దానికి సంబంధించి విద్యార్థులకు ఐవి కేంబ్రిడ్జ్ కరికులం అవార్డ్స్ మరియు బెస్ట్ అటెండెన్స్ అవార్డ్స్, స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్, మరియు అకాడమిక్ ఎక్సలెంట్ అవార్డ్స్, మరియు మూడు రోజులపాటు జరిగిన స్పోర్ట్స్ ఫియస్తాలో భాగంగా విద్యార్థులు టీం జార్డన్, టీం బోల్ట్, టీం ధోని, టీ మెస్సి జట్లుగా ఏర్పడి క్రికెట్, బాస్కెట్ బాల్, హడల్ గేమ్, మరియు అథ్లెటిక్స్ మొదలగు ఆటలు ఆడగా గెలుపొందిన వారికి మెడల్స్ ప్రశంసా పత్రాలు మరియు గెలిచిన టీం జార్డన్ కి ట్రోఫీ ఇవ్వడం జరిగింది. స్పోర్ట్స్ కోచస్ కి మెడల్స్ ప్రశంసా పత్రాలతో వారిని సన్మానించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పీఈటీలు తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ స్పోర్ట్స్ ఫియస్తాలో పాల్గొని ఉత్సాహంగా ఆడడంతో గెలుపొందిన వారికి కూడా మెడల్స్ ఇవ్వడం జరిగింది. తదుపరి విద్యార్థుల తల్లిదండ్రులు దేశభక్తికి సంబంధించిన పాటలు పాడడం, నృత్యాలు చేయడం పలువురిని ఆకట్టుకుంది . ఈ విధంగా జరిగిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులే కాక భారీ ఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం దరఖాస్తులు 156 రాగా వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఎక్కువగా భూ సంబంధిత సమస్యలపై 48 దరఖాస్తులు, డిఆర్డిఓ 15, జిడబ్ల్యూ ఎంసి 13, జడ్పీ సీఈవో 14 దరఖాస్తులు వచ్చాయని, మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పైన దరఖాస్తులు వచ్చి నట్లు పేర్కొన్నారు. ఎక్కువగా కుటుంబ సమస్యల పైన వచ్చిన దరఖాస్తులను జిల్లా సంక్షేమ శాఖ అధికారి మరియు సఖి అధికారికి ఎండార్స్ చేస్తూ వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. అవసరమైతే పోలీసు అధికారులకు సమాచారం



ఇచ్చి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యదేవి సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి పెండింగ్ అర్జీలను పరిష్కరించండి..

## – జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి: ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పలు శాఖల్లో పెండింగులో ఉన్న ప్రజావాణి దరఖాస్తులపై సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకు 19501 అర్జీలు రాగా, 18838 అర్జీలను పరిష్కరించడం జరిగిందని, ఇంకనూ 663 అర్జీలు పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ రోజు(71) అర్జీలు రావడం జరిగిందన్నారు. ఆయా శాఖల అధికారులు పెండింగులో ఉన్న అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా దినపత్రికల్లో వస్తున్న వ్యతిరేక వార్తలకు రేజాయిన్డర్స్ వెంటనే పంపించాలని తెలిపారు. ఆదివారం రోజున లాంఛనంగా ప్రారంభించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కార్యక్రమాన్ని విజయవంతం చేసినందులకు, 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినందులకు అధికారులకు, ఉద్యోగులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు సంబంధించిన దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల, మున్సిపల్ లోని ప్రజాపాలన కేంద్రాల్లో



నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పై వచ్చిన ఫిర్యాదులను పురస్కరించుకొని దరఖాస్తులను ఫిజికల్ గా పరిశీలించాలని తెలిపారు. ఒకే కుటుంబం లో రెండు, మూడు ఇండ్లు మంజూరు అయినట్లు పత్రికల్లో వచ్చిన వార్తల(ఇతర జిల్లాల్లో) ఆధారంగా పంచాయతీ కార్యదర్శులు మరొకసారి లబ్ధిదారుల ఇండ్లు పరిశీలించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు టేకులపల్లి మండలం ప్రగల్లపాడు గ్రామంలో లో నివసిస్తున్న భూక్య సుక్య తండ్రి హిరామల్ లేటు సర్వేనెంబర్ 133 /146 లోగల 1.24 కుంటల భూమి తన నాన్నగారైన హీరామల్ పేరు మీద పాస్ బుక్ ఉన్నదని, దానిని తన పేరు మీదకు మార్చుకొనుటకు పలుమార్లు తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసి ఉన్నానని చేసిన కావున త్వరితగతిన సమస్యను పరిష్కరించి తన పేరు మీద పట్టాదార్ పాస్ పుస్తకం మంజూరు చేయాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ కు ఎండర్స్ చేశారు.

ములకలపల్లి మండలం చంద్రుకుంట గ్రామానికి చెందిన ఎస్టీ కోయ గిరిజనులు 40 కుటుంబాలు పోడు వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని ప్రభుత్వం మాకు పోడు మీద హక్కు పత్రం కల్పించిందని మేము సంవత్సరానికి ఒక పంట మాత్రమే వేసి ప్రస్తుతం మన జీవనం కొనసాగిస్తున్నామని



మాకు బోర్లు మరియు కరెంటు అనుమతిస్తే మేము మా గ్రామస్తులం అందరం రెండు పంటల వ్యవసాయం చేస్తూ మా పిల్లల చదువులకు మా అప్పులు తీర్చుకొనుటకు ఆర్థికంగా మాపు ఉపయోగపడుతుందని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం అటవీ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ మండలం, నవభారత్ గ్రామం, గాంధీనగర్ కు చెందిన భూపతి ప్రమీల తన కుటుంబ సభ్యులతో కలిసి 5-4-193 నెంబర్ గల ఇంటిలో నివసిస్తున్నామని ప్రభుత్వ పథకం అయినటువంటి గృహ జ్యోతి పథకమునకు నేను అర్హురాలినిగా భావించి దరఖాస్తు చేసుకోని ఉన్నానని నా యొక్క కరెంటు మీటర్ సర్వీస్ నెంబర్ ను గృహ జ్యోతి పథకమునకు అర్హురాలు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం విద్యుత్ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. పాల్వంచ గాంధీనగర్, ఐదో వార్డు కు చెందిన అలవాల భారతమ్మ భర్త అలవాల యాకయ్య గత 50 సంవత్సరాలుగా 11-2-223 ఇంటిలో నివసిస్తున్నామని ఇల్లు కురుస్తున్నందున మా ఇంటిని మరల నిర్మించుకొనుటకు కూల్చివేసి ఇంటి నిర్మాణ అనుమతి కొరకు మున్సిపల్ అధికారులు సంప్రదించగా మున్సిపాలిటీ నుండి అధికారులు వచ్చి ఫోటోలు తీసుకొని వివరాలు కూడా తీసుకోవడం జరిగిందని అనుమతుల గురించి అడిగితే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని ఇంటి నిర్మాణ అనుమతి లేకపోవడంతో నేను నా భర్త మరియు నలుగురు పిల్లలు ఎక్కడ ఉండాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని మా కుటుంబ సభ్యులు అందరూ కూడా ఆరుబయట నిద్రించుచుండగా వీధి కుక్కలు వచ్చి నన్ను కరిచినవని ఇదే విషయమై మున్సిపాలిటీ వారికి కూడా తెలియజేయడం జరిగినదని అయినా కానీ మాకు ఎటువంటి న్యాయం జరగలేదని మాకు ఇంటి నిర్మాణం కొరకు అనుమతులు ఇప్పించగలరని చేసిన దరఖాస్తు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పంచాయతీ అధికారికి ఎండార్స్ చేశారు. ములకలపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ అన్నారంకు చెందిన గ్రామ రైతులు ముర్రేడు వాగు నందు పిల్లర్ 20 మోటార్స్ వేసే రైతులు వ్యవసాయం చేస్తున్నామని రాత్రిపూట ఇసుక ట్రాక్టర్ వల్ల నీరు అడుగంటుతున్నాయని వ్యవసాయం చేయడానికి ముర్రేడువాగులో నీరు ఉండట్లేదు ములకలపల్లి ఎమ్మార్వోకి చెప్పిన పట్టించుకోవట్లేదు ఈ రెండు నెలల వరకు ఇసుక ట్రాక్టర్ ను ఆపు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఏ డి మైన్స్ శాఖాధి గారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పురపాలిక ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ బాధ్యతలు

జనగామ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల అదనపు బాధ్యతలను ప్రత్యేక అధికారులకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో జనగామ పురపాలిక ప్రత్యేకాధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సోమవారం మునిసిపల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్, పురపాలిక ప్రత్యేకాధికారిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎల్హెచ్పీ కాంట్రాక్ట్ పోస్టుల ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల

జనగామ జిల్లా, జనవరి 27 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జనగామ జిల్లా కార్యాలయములో ఎం.ఎల్.హెచ్.పీ. (09) పోస్టులు (నోటిఫికేషన్ 2/2024, తేది 11.12.2024) కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి 19.12.2024 రోజు వరకు స్వీకరించిన ధరఖాస్తులకు సంబంధించిన మెరిట్ మరియు ఎంపికైన అభ్యర్థుల జాబితాలను జనగామ జిల్లా అధికారిక వెబ్సైట్ https://jangaon.telangana.gov.in// లో మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయములో నోటీస్ బోర్డ్ నందు ఉంచనైనది. ఎంపికైన అభ్యర్థులు తమ ఒరిజినల్ ధృవీకరణ పత్రాలతో వ్యక్తిగతంగా 30.01.2025 రోజున మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జనగామ కార్యాలయము నందు హాజరు కాగలరని కోరనైనది.

# కిడ్నీ రాకెట్‌లో 9 మంది అరెస్ట్

**- కిడ్నీ అవసరమైన వారి నుంచి రూ.60 లక్షలు వసూలు**

**- బాధితునికి రూ.5లక్షలు**

**- బ్రోకర్లు, డాక్టర్లు, ఆస్పత్రి యజమానులకు వాటాలు**



సిటీ: పేదోళ్ల అవసరంతో పెద్దోళ్లు దందాను కొనసాగించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారిని టార్గెట్ చేశారు. కిడ్నీ కావాల్సిన వారి నుంచి రూ.50లక్షల నుంచి రూ.60లక్షలు వసూలు చేసి, కిడ్నీ డోనర్స్‌కు మాత్రం రూ.4 నుంచి 5 లక్షలు ముట్టజెప్పేవారు. అలకానంద ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడిలపై సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్‌వోటీ, సరూర్‌నగర్ పోలీసులు తనిఖీలు చేసి పట్టుకున్నారు. దర్యాప్తు అనంతరం 15 మంది ముఠాలోని 9 మందిని అరెస్టు చేశారు. ఎల్బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. సరూర్‌నగర్‌లోని అలకానంద ఆస్పత్రికి సుమంత్ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నాడు. 2022 నుంచి హైదరాబాద్‌లో జననీ ఆస్పత్రిని నిర్వహించారు. అందులో నష్టాలు రావడంతో దాన్ని మూసేసి.. ఆరు నెలలుగా అలకానంద ఆస్పత్రిని నిర్వహిస్తున్నారు. జననీ ఆస్పత్రిని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సుమంత్‌ను లక్ష్మణ్ అనే బ్రోకర్ కలిశాడు. ఆస్పత్రి మూసేయొద్దని చెప్పిన లక్ష్మణ్.. కిడ్నీ దందాను వివరించాడు. సుమంత్ అంగీకారంతో అవినాష్ అనే డాక్టర్, పవన్ అనే మరో బ్రోకర్‌తో చేతులు కలిపి కిడ్నీ మార్పిడి దందాకు తెరలేపారు. ఈ దందాలో సుమంత్, అవినాష్, పవన్ కింగ్‌పిన్‌గా వ్యవహరించారు. తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి పవన్ కిడ్నీ అవసరమైన వారిని, డోనర్స్‌ను తీసుకొచ్చేవాడు. ఆస్పత్రిలో చేర్పించి, డాక్టర్ అవినాష్, మరికొంత మంది డాక్టర్స్‌తో కలిసి కిడ్నీ మార్పిడీ చేసేవారు. ఒక్కో ఆపరేషన్‌కు రూ.50లక్షల నుంచి రూ.60 లక్షలు వసూలు చేశారు. డోనర్స్‌కు రూ.5లక్షలు చెల్లించి, మిగతా డబ్బులు వాటాలుగా పంచుకునే వారు. తమిళనాడుకు చెందిన నసింభాను, ఫిర్దోస్ కిడ్నీ డోనర్స్. అలాగే బెంగళూరుకు చెందిన రాజశేఖర్, ప్రభ కిడ్నీ మార్పిడి చేయించుకున్న వారిగా పోలీసులు గుర్తించారు. ఎలాంటి అనుమతులూ లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా శస్త్ర చకిత్సలు జరిగాయి. ఇప్పటి వరకు మొత్తం 20 ఆపరేషన్స్ ఆస్పత్రిలో చేశారు. అవినాష్ చైనాలో, సుమంత్ ఉబ్జెకిస్థాన్‌లో ఎంబీబీఎస్ చేశారు. వారిద్దరితో పాటు మరో ఏడుగురిని అరెస్టు చేశారు. ఇప్పటి వరకు నలుగురు నిందితులను ప్రశ్నించగా.. ఆస్పత్రి సిబ్బంది, వైద్యుల గురించి ఆరా తీశారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటకకు చెందిన వ్యక్తులకు ఇందులో సంబంధం ఉందని పూర్తి విచారణ తర్వాత పూర్తి వివరాలు వెలుగు చూస్తాయని సీపీ వివరించారు. మరో ఇద్దరు డాక్టర్స్ రాజశేఖర్, షోహిబ్, తమిళనాడు, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన డాక్టర్లు, బ్రోకర్లు పవన్, పూర్నా, లక్ష్మణ్‌తోపాటు మరికొంత మంది పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్టు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు ప్రవీణ్‌కుమార్, కె.మురళీధర్, అదనపు డీసీపీలు బి.కోటేశ్వర్‌రావు, ఎండీ షేక్ హుస్సేయిన్, ఏసీపీ ఎ.క్రిష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ వి.సైదారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన వేరుశనగ రైతులు

**-మద్దతు ధర ప్రకటించాలని ఆందోళన**

**- వ్యాపారస్తులు సిండికేట్ అయి ధర తగ్గిస్తున్నారని ఆవేదన**

**- వికారాబాద్ జిల్లా పరిగి మార్కెట్ యార్డు వద్ద ఘటన**



పరిగి: పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ వేరుశనగ రైతులు ఆందోళన చేపట్టారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా పరిగి మార్కెట్ యార్డు వద్ద జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. చుట్టుపక్కల ప్రాంతాల రైతులు, ఇతర జిల్లాల నుంచి రైతులు శుక్రవారం ఉదయం పరిగి మార్కెట్‌కు వేరుశనగ పంటను తీసుకొచ్చారు. శుక్రవారం ఈనాం వెబ్‌సైట్ మొరాయించడంతో అధికారులు ట్రేడింగ్ నిర్వహించలేదు. శనివారం మధ్యాహ్నం ఆన్‌లైన్ బిడ్డింగ్ నిర్వహించగా రూ.4,400 నుంచి రూ.5,800 ధర పలికింది. దాంతో మద్దతు ధర రావడం లేదని రైతులు ఆందోళనకు దిగారు. మార్కెట్ యార్డులోని దుకాణ సముదాయాలన్నీ మూయించి ఆందోళన వ్యక్తం చేశారు. ధర తగ్గడంపై అధికారులను నిలదీయగా సరైన సమాధానం చెప్పక పోవడంతో రైతులు రోడ్డెక్కారు. హైదరాబాద్-బీజాపూర్ హైవేపై బైటాయించి నిరసన తెలిపారు. వేరుశనగ క్వింటాలుకు రూ.6,783 ధర ఉంటే ఇక్కడ రూ.4 వేల నుంచి రూ.5 వేలు మాత్రమే ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పరిగి మార్కెట్ యార్డులో ట్రేడర్లంతా సిండికేట్‌గా మారి ధర తగ్గిస్తున్నారని రైతులు ఆరోపించారు. అధికారులు వచ్చి హామీ ఇస్తేనే తప్ప అక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించి కూర్చున్నారు. అధికారులు రైతులకు నచ్చజెప్పి మార్కెట్‌లోకి తీసుకొచ్చారు. మద్దతు ధరపై మార్కెట్ కార్యదర్శిని నిలదీశారు. గందరగోళం ఏర్పడటంతో రైతులు మరోసారి రోడ్డు పై బైటాయించారు. దాంతో మార్కెట్ కార్యదర్శి ఇంతకుముందు జరిగిన ట్రేడింగ్‌ని క్యాన్సల్ చేసి, మరోసారి ట్రేడింగ్ నిర్వహిస్తామని చెప్పారు.

లేదా ఉన్నతాధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేలా చూస్తానని చెప్పడంతో రైతులు శాంతించారు. వేరుశనగ పంటకు మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు.

# రక్షణ రంగంలో భారత్ మరో మైలురాయి

ముంబై: భారతదేశం స్వశక్తితో వ్యూహాత్మక ఆయుధాలను తయారుచేసుకుంటూ ఒక్కో అడుగు ముందుకేస్తుంది. ఈ క్రమంలో సూపర్ సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేయడంలో దృష్టిసారించింది.. తద్వారా దేశ రక్షణ రంగం సరికొత్త మైలురాళ్లను చేరుకుంటుంది. తాజాగా.. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్డీవో) విభాగమైన హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ల్యాబోరేటరీ (డీఆర్డీఎల్) దీర్ఘకాలిక సూపర్ సోనిక్ కంబష్టన్ రాంజెట్ (స్క్రాంజెట్) ఇంజిన్ ను విజయవంతంగా గ్రౌండ్ టెస్ట్ చేసింది. 120 సెకన్లపాటు గ్రౌండ్ టెస్ట్ జరిపినట్లు రక్షణ శాఖ వెల్లడించింది. హైపర్ సోనిక్ క్షిపణులు ధ్వని వేగంకంటే ఐదు రెట్లు ఎక్కువ వేగంతో ప్రయాణిస్తాయి. అంటే ఇవి మాక్5 కంటే వేగంగా దూసుకుపోతాయిభారతదేశంలో అత్యంత విశ్వసనీయ ప్రొవైడర్ - స్టార్ హెల్త్‌తో ఆన్‌లైన్‌లో ఆరోగ్య భీమాను కొనండి. పన్ను ఆదా చేయండి, మీ ప్రియమైనవారికి అవసరమైన రక్షణను అందిస్తూ తక్షణమే భద్రత కల్పించండి.డీఆర్డీఓ చేపట్టిన ప్రయోగం విజయవంతం కావడం పట్ల చైర్మన్ డాక్టర్ వీ సమీర్ కామత్, ఇతర బృందాన్ని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అభినందించారు. తరువాతి తరం హైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో ప్రస్తుతం విజయవంతం అయిన ప్రయోగం ఒక ముఖ్యమైన దశ అని చెప్పారు. డీర్డీవో అధికారి ఒకరు మాట్లాడుతూ.. అమెరికా, రష్యా, చైనా, భాతరదేశం హైపర్ సోనిక్ టెక్నాలజీపై పనిచేస్తున్న దేశాలలో ఉన్నాయని, ఈ సాంకేతికతకు కీలకం స్క్రామ్‌జెట్ ఇంజిన్‌లలో ఉందని తెలిపారు. హైపర్ సోనిక్ క్షిపణులు 5,400 కిలో మీటర్ల (మాక్ 5) వేగంతో ప్రయాణించగలవు. ఇవి ధ్వనివేగం కంటే ఐదు రెట్లు ఎక్కువ. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో భారత్ హైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధిలో మరో అడుగు ముందుకేసింది.

భారతదేశం హైపర్ సోనిక్ క్షిపణులను అభివృద్ధి చేయడంలో వేగంగా ముందడుగు వేస్తోంది. ఈ క్రమంలో భారత్ సరిహద్దు దేశాలైన పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్ వంటి దేశాలకు పెద్ద సవాలు అని చెప్పొచ్చు. ఎందుకంటే.. ఈ క్షిపణులను అత్యంత అధునాతన వాయు రక్షణ వ్యవస్థలతో ట్రాక్ చేయడం, అడ్డుకోవడం దాదాపు అసాధ్యంహైపర్ సోనిక్ క్షిపణుల అభివృద్ధి చాలా సవాళ్లతో కూడుకున్నది. తక్కువ ఎత్తులో ప్రయాణించడం వీటి ప్రత్యేకత. హైపర్ సోనిక్ క్రూజ్ క్షిపణులు స్క్రామ్ జెట్ ఇంజిన్ లను ఉపయోగించుకొని తమ ప్రయాణ మార్గమంతటా హైపర్ సోనిక్ వేగాన్ని ప్రదర్శిస్తాయి. ఈ ఇంజిన్లు లోనికి వచ్చే గాలిని సంపీడనానికి గురిచేసి, ఇంధనంతో మిశ్రమం చేస్తాయి. ఆ తరువాత చెలరేగే ప్రజ్వలనతో సూపర్ సోనిక్ వేగం సాధ్యమవుతుంది.

# అటవీ పార్కులో రైతులకు ఆంక్షలు పెట్టొద్దు

**- సందర్శకుల కోసం రిజిస్టర్ ఏర్పాటు చేయాలి**

**- అంబరిపేట పార్కును సందర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల: జగిత్యాల రూరల్ మండలం అంబారిపేటలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్కులో ముఖ్యంగా అంబారిపేట రైతులకు టికెట్ వంటి ఎలాంటి ఆంక్షలు పెట్టొద్దని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అటవీశాఖ అధికారులకు సూచించారు. శనివారం జగిత్యాల అర్బన్ అంబారిపేట పార్క్ ను పట్టభద్రుల ఎమ్మెల్సీజీవన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి,మున్సిపల్ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులతో కలిసిసందర్శించారు.ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అటవీ శాఖ జగిత్యాల రేంజ్ ఆఫీసర్ పద్మారావు పూలమొక్క అందించి స్వాగతం పలికారు.నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్సీపార్కులో తిరిగి పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూప్రధానంగా అంబారి పేట్ రైతులకు ఏలాంటి ఆంక్షలు పెట్టొద్దన్నారు.అంబారి పేట్ రైతుల పొలాలకు దారి ఇదేనని చెబుతూ రైతులు పొలం దగ్గరికి వెళ్తే టికెట్ లాంటి ఆంక్షలు విధించరాదన్నారు.

అలాగే పార్కులో ఎంట్రీ, ఎగ్జిట్ రిజిస్టర్ లో ఆధారాలు గల ప్రూఫ్ లాంటి జాగ్రత్తలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే పార్కులో సెక్యూరిటీ ఉంటుందని జీవన్ రెడ్డి అన్నారు.పార్కు కు వచ్చిన సందర్శకులకు నీటి సమస్య, తదితర సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఫారెస్ట్ అధికారులకు సూచించారు.మెడికల్ కిట్ తో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శ్రీనివాస్,కౌన్సిలర్లు దుర్గయ్య, హనుమండ్ల జయశ్రీ, నక్క జీవన్,ఆసియా సుల్తానా,కాంగ్రెస్ నాయకులు జున్ను రాజేందర్, రజినీకాంత్,బొల్లి శేఖర్,గిరిధర్, అల్లాల సరిత, రమేష్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# పోషించని కొడుకులకు,కూతుర్లకు కౌన్సిలింగ్

జగిత్యాల: కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు ,కూతుర్లకు,వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు ఆ కొడుకులు, కూతుర్లను, కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి అయిన ఆర్డీవో 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన గొంటాల నారాయణ, శ్యామల అనే వృద్ధ తల్లిదండ్రులను ఆమె పెద్ద కుమారుడు ,పెద్ద కోడలు,చిన్న కొడుకు,చిన్న కోడలు పోషించక వేధింపులకి గురి చేస్తున్నారని ,మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెంది జగిత్యాల పట్టణంలో అద్దెకు ఉంటున్న వృద్ధ తల్లిదండ్రులు పొద్దటి వీరయ్య, అనసూయ లను జగిత్యాల లోనే చిరు వ్యాపారాలు చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు నిరాదరిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని , జిల్లా కేంద్రానికే చెందిన ఆవాల కనకయ్య,కాంతమ్మల ను వారి ఇద్దరు కూతుళ్లకు సమానంగా ఆస్తులు పంచి ఇచ్చినప్పటికీ పోషించడం లేదనే కారణంగా సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ ప్రతినిధులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో గౌరిశెట్టి విశ్వనాథం,వెల్ముల ప్రకాశ్ రావు,కరుణ తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు ,కూతుర్లకు శనివారం కౌన్సెలింగ్ ఇవ్వడం తో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని, లేకుంటే తమపై చట్ట ప్రకారము ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో కు కేసు దాఖలు చర్యలు తీసుకోవాలని స్టాంపు పేపర్ పై ఒప్పంద పత్రం రాసిచ్చారు..ఈ కౌన్సి లింగ్ లో కొడుకులు, కోడళ్లు, కూతుర్లు,తల్లిదండ్రులు,వారి బంధువులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కొలువు కోసం డీప్

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాల భర్తీ వేగం పుంజుకుంది. తాము ఏటా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఏడాదిలో 55 వేల మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్య పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రైవేటు కొలువులపై దృష్టిపెట్టారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వంలో ప్రైవేటు సంస్థల్లోనూ అర్హులకు ఉద్యోగాలు ఇచ్చేలా డీఈఈటీ(డీట్)యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఈ యాప్ ఏఐ ఆధారంగా పనిచేస్తుంది. పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా పనిచేస్తుంది. నిరుద్యోగులకు ఉన్న నైపుణ్యాల ఆధారంగా ఉద్యోగ అవకాశాలు ఈ డిజిటల్ ప్లాట్‌పాం కల్పిస్తుంది. రాష్ట్రంలోని యువతకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చడమే లక్ష్యంగా దీనిని ప్రభుత్వం రూపొందించింది. దీంతో రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ప్రైవేటు సంస్థలో నిరంతరం ఉద్యోగాల కల్పనకు ఈ డీట్ యాప్ పనిచేస్తుందిఈ యాప్‌లో ఉద్యోగ సమచారంతోపాటు స్కిల్ ప్రోగ్రామ్‌లతోపాటు అన్నీ ఒకేచోట లభించేలా డిజిటల్ ప్లాట్‌ఫాం అందుబాటులోకి తెచ్చారు. ప్రత్యేక యాప్‌ను రూపొందించిన ప్రభుత్వం వివిధ కంపెనీలు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను అలాగే అప్రెంటిస్‌షిప్, ఇంటర్న్‌షిప్ తదితర వివరాలను ఈ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అందుబాటులోకి తెస్తుంది. వివిధ అవసరాలకు తగినట్లుగా కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేసుకుంటాయి.నిరుద్యోగులతోపాటు పైనల్ ఇయర్‌లో ఉన్న విద్యార్థులు తమ పూర్తి వివరాలను ఇందులో నమోదు చేసుకోవడం ద్వారా సులభంగా ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది. వివరాలు నమోదుచేసుకున్న అభ్యర్థులకు కంపెనీలు తమ అవరసాలకు తగిన ఉపాధి అవకాశాలకు సంబంధించిన మెస్సేజ్‌లు, మెయిల్స్ పంపించడంతోపాటు కాల్స్ కూడా చేసి ఇంటర్వ్యూలునిర్వహిస్తాయి. ఈ యాప్ ద్వారా ఉద్యోగాలు కోరుకునేవారికి మాత్రమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చేవారికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. మెరుగైన స్కిల్స్ ఉన్నవారిని ఎంపిక చేసుకోవడానికి కంపెనీలకు వెసులుబాటు కలిగింది.డీట్ యాప్ ప్రస్తుతం ప్లేస్టోర్‌లో అందుబాటులో ఉంది డీఈఈటీ పేరిట ఉంటుంది. దీనిని డౌన్‌లోడ్ చేసుకుని ఉద్యోగం కోసం సైన్‌ఇన్ అవ్వాల్సి ఉంటుంది. అందులో వారు అడిగిన ప్రొఫైల్ డేటాను పూర్తిచేసి దరఖాస్తులను సమర్పించాలి. యాప్‌లో లాగిన్ అయిన తర్వాత మీరు ఎలాంటి ఉద్యోగాలు చేయాలనుకుంటున్నారో చూడాలి.వీటితోపాటే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు కూడా ఈ యాప్‌లో ఉంటాయి.

# మహిళలకు కుట్టుమిషన్లు...

నల్గొండ: తెలంగాణలో మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రకరకాల పథకాలు అమలు చేస్తోన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. మరో వినూత్న పథకాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయటమే తమ లక్ష్యమని పదే పదే చెప్తున్న ప్రభుత్వం.. మహిళలంతా తమ కాళ్ల మీద తాము నిలబడాలన్న ఆలోచనతో అందరికీ ఉపాధి కల్పించే ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే.. మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వాలని నిర్ణయించింది. తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా.. మైనారిటీ వర్గాలకు చెందిన అర్హులైన మహిళలకు.. ఉచితంగా కుట్టు మిషన్లను అందించనున్నారు. అర్హులైన వారు నేరుగా ఆన్‌లైన్‌లోనే అప్లై చేసుకునే అవకాశం ఉంది. అయితే ఈ కుట్టుమిషన్లను ఇప్పటికే కుట్టుపనిలో ట్రైనింగ్ పొందిన.. ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైనులు, పార్సీ లాంటి మతాలకు చెందిన మైనార్టీ మహిళలకు మాత్రమే ఇస్తారు.

ఈ ఉచిత కుట్టు మిషన్లు పొందేందుకు కావాల్సి అర్హతలు ఇవే:

- మహిళ కనీసం 5వ తరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలి.
- బాప్టిజం, బీసీ-సీ సర్టిఫికెట్ కలిగి ఉండాలి
- కుట్టుపనిలో ట్రైనింగ్ పొందిన సర్టిఫికెట్ ఉండాలి. అనుబంధంగా ఉన్న సంస్థల నుంచి శిక్షణ పొందిన వారు కూడా ఇందుకు అర్హులే. 21 నుంచి 55 సంవత్సరాల వయస్సు వారై ఉండాలి.
- తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉండాలి లేదా ఆదాయ ధృవీకరణ పత్రం ఉండాలి. తప్పనిసరిగా నిరుద్యోగులై ఉండాలి.

కుటుంబ సంవత్సర ఆదాయం గ్రామాల్లో రూ.1.5 లక్షలు గానూ.. పట్టణాల్లో రూ.2 లక్షల కంటే తక్కువగా ఉండాలి.

# విచిత్రమైన వాతావరణం... వ్యాధులకు అవకాశం

హైదరాబాద్: కాలుష్యం కాలాలను మర్చేస్తోంది. పెరుగుతున్న పొల్యూషన్‌తో ఏ సీజన్‌లో ఉండాల్సిన వాతావరణం ఆ సీజన్‌లో ఉండడంతో వేసవిలో వానలు కురుస్తున్నాయి. వానాకాలం, చలికాలంలో ఎండదు కొడుతున్నాయి. దీంతో మన ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. వ్యాధులు ముసురుకుంటున్నాయి.ప్రస్తుతం శీతాకాలం. చలి తీవ్రత కొనసాగుతోంది. అయితే ఇదే సమయంలో మధ్యాహ్నం ఎండ దంచి కొడుతోంది. పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా ఎక్కువగా నమోదవుతున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. తెల్లవారు జాము వరకు కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకన్నా తక్కువగా నమోదవుతున్నాయి. ఉదయం 8 గంటల వరకు పొగ మంచు కురుస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తెల్లవారాక కూడా లైట్లు వేసుకుని వెళ్తున్నారు. ఇక ఉదయం 9 గంటలు దాటగానే మళ్లీ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి.పగటి ఉష్ణోగ్రతలు సాధారణంగా శీతాకాలంలో 25 నుంచి 30 డిగ్రీలలోపే నమోదు కావాలి. కానీ, వారం పది రోజులుగా తెలంగాణలో భిన్నంగా ఉంటున్నాయి. 30 నుంచి 32 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 34 డిగ్రీల వరకు పెరుగుతున్నాయి. దీంతో ఎండ తీవ్రత ఎక్కువగా అనిపిస్తోంది. చిరు వ్యాపారులు, మధ్యాహ్నం బయటకు వచ్చిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి చలికి గజగజ వణుకుతున్న జనాలు.. పగలు ఎండలు చూసి ఇప్పుడే ఇంత ఎండలా అని ఆశ్చర్యపోతున్నారు.తెలంగాణలో ప్రస్తుతం భిన్న వాతావరణం నెలకొంది. దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి ఉష్ణోత్రలు కొన్ని జిల్లాలో 10 డిగ్రీలకు దిగువన నమోదవుతున్నాయి. సంగారెడ్డిలో కనిష్ఠ ఉష్ణోగ్రత 7 డిగ్రీలుగా నమోదైంది. కుమురంభీం ఆసిఫాబాద్‌లో 7, రంగారెడ్డిలో 8, వికారాబాద్‌లో 9, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్‌లో 10, నిర్మల్, ఆదిలాబాద్‌లో 12 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యా. జీహెచ్‌ఎంసీ పరదిలో 10 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రాజేంద్రనగర్‌లో 9 డిగ్రీలు, పటాన్‌చెరులో 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ఇక పగలు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి, భూపాలపల్లి, వరంగల్, హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రత 32 డిగ్రీలుగా నమోదైంది. ఆదిలాబాద్, జగిత్యాల, నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, మెదక్, సంగారెడ్డి తదితర జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి.మారుతున్న వాతా వరణం వ్యాధులకు కారణమవుతోంది. తోంది. రాత్రి వేళ.. చలి చంపేస్తోంది. అయితే తెలంగాణ వాసులకు చలి గాలుల నుంచి ఇప్పుడిప్పుడే ఉపశమనం ఉండేలా లేదు.అలాంటి వేళ..భారత వాతా వరణ విభాగం కీలక అప్ డేట్ ఇచ్చింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్ నగర ప్రజలకు శీతాకాలపు చలి గాలుల నుండి ఉపశమనం లభించే అవకాశం లేదట. అంతేకాదు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ సైతం ప్రకటించింది. ఇక ఉష్ణోగ్రతలు రాత్రి పూట 11 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాలు, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్, ములుగు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా, వికారాబాద్, మేడ్చల్ ? మల్కాజిగిరి, హైదరాబాద్‌తో సహా తెలంగాణ లోని వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది.అలాగే రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం, మహబూబాబాద్, భద్రాద్రి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సైతం ఇదే వాతావరణం వర్తిస్తోందని స్పష్టం చేసింది. అయితే తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలో బుధవారం అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రత 9.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది.

మరోవైపు తెలంగాణలో ఉదయం పూట భారీగా చలి వేస్తోంటే.. మధ్యాహ్నం మాత్రం ఎండలు మాత్రం మండిపోతున్నాయి. ఇంకా ఉదాహరణగా చెప్పాలంటే.. ఉదయంపూట ఉష్ణోగ్రతలు10 డిగ్రీల లోపే ఉంటున్నాయి.కానీ మధ్యాహ్నం కాగానే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న పరిస్థితి ఉంది. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోద వుతున్నాయి. హైదరాబాద్‌లో కనిష్టంగా16 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమో దవుతోంటే.. గరిష్టంగా 32 డిగ్రీలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. అయితే ఈ భిన్న వాతావరణం వల్ల ప్రజలు.. సీజనల్ వ్యాధులతోపాటు ఇతర ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.. చలి, ఎండ కారణంగా శరీరం మార్పు లకు లోనవుతోంది. దీంతో దగ్గు, జలుబు.జ్వరం కేసులు పెరుగుతు న్నాయి. ఇక ఉష్ణోగ్రతలు పెరిగితే డెంగీ కేసులు పెరిగే అవకాశం ఉందని డాక్టర్లు పేర్కొంటున్నారు. ఇలాంటి వాతావరణం దోమలు వృద్ధి చెందడానికి అనుకూలంగా ఉంటుందని పేర్కొంటున్నారు.తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉదయం ఎండ కారణంగా శీతల పానీయాలు తీసుకోవడం, రాత్రి చలికి దుప్పట్లు కప్పుకోవడం వలన అనారోగ్య సమస్యలు వస్తాయని సూచిస్తున్నారు. చల్లని పదార్థాలు తీసుకోవద్దని పేర్కొంటున్నారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలి

**– అదనపు కలెక్టర్ డి.వేణు**



పెద్దపల్లి: రోడ్డు పై ప్రయాణించే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాలు కార్యక్రమంలో ఆర్.టి.ఓ టి.రంగా రావు తో కలిసి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలకు సంబంధించి సుప్రీంకోర్టు నుంచి కూడా మార్గదర్శకాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనదారుల హెల్మెట్ ధరించడం, కార్లలో ప్రయాణిం చే సమయంలో సీట్ బెల్ట్ పెట్టుకోవడం చాలా ముఖ్యమ ని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పట్ల ప్రజల నిర్లక్ష్య ధోరణి వీడాలని అన్నారు. ప్రతి సంవత్సరం దేశంలో జరిగే లక్షా 70 వేల ప్రమాదాలలో లక్షా 30 వేల ప్రమాదాలు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించ డం వల్ల నివారించ వచ్చని అన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం వల్ల దురదృష్టవ శాత్తు ప్రమాదాలు జరిగినా ప్రాణాలు కాపాడుకోవచ్చు అని అన్నారు. రోడ్డు పై ప్రమాదాలు క్షణ కాలంలో జరుగుతాయని, వీటిలో చనిపోయే వారిలో 75 శాతం పైగా కుటుంబ పోషకులే ఉంటున్నారని, మన నిర్లక్ష్యం వల్ల మన కుటుంబాలు నష్టపోతున్నారని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా ప్రమాణాల పాటించాలని అన్నారు. రోడ్డు పై మనం బాధ్యతతో వ్యవహ రించాలని అన్నారు. టి జంక్షన్ దగ్గర ఊర్లలో నుంచి మెయిన్ రోడ్డు కు వచ్చే సమయంలో ఒకటి రెండు సార్లు రొడ్డుకు ఇరు వైపులా చూసుకోవాలని, ఇతర వాహనాలనం ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అనం తరం అదనపు కలెక్టర్ అధికారులు సిబ్బంది చే రోడ్డు భద్రత ప్రమాణాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్ పెక్టర్ ఎం. మధు, సంబంధిత ఆర్.టి.ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఎయిర్ పోర్టు అడుగులు

ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కొంత స్థలాన్ని ప్రతిపాదించారు. సుజాతనగర్ మండలం గరీబ్‌పేటలో గుర్తించిన స్థలాన్ని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా బృందం తాజాగా పరిశీలించింది. ఏరో ప్లానింగ్, ఆర్కిటెక్ట్, ఆపరేషన్స్, ఇంజినీరింగ్ విభాగం ప్రతినిధులు ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు. ఖమ్మం ఎంపీ రఘురామ్ రెడ్డి, కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, కేంద్ర బృందంతో కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. దీనికి సంబంధించిన ముఖ్యమైన 5 అంశాలు ఇలా ఉన్నాయి.కేంద్ర బృందం ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు గరీబ్‌పేటకు చేరుకున్నారు. మ్యాప్ వివరాలతో పాటు చుట్టుపక్కల సుజాతనగర్, చుంచుపల్లి, కొత్తగూడెం మండలాల పరిధిలోని ప్రదేశాల్ని పరిశీలించారు. సమీపంలో ఉన్న వాగులు, కుంటలు, అడవి, భూ స్వభావం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.విమానాశ్రయం ఏర్పాటుకు సుమారు 954 ఎకరాలు గుర్తించామని జిల్లా కలెక్టర్ వివరించారు. దీంట్లో అటవీశాఖకు చెందినది 754 ఎకరాలు కాగా.. పట్టా భూమి 200 ఎకరాలు ఉందని చెప్పారు. పరిసర ప్రాంతాల్లో ఎత్తైన విద్యుత్ టవర్లు, కొండలు, నీటికుంటలు లేవని కేంద్ర బృందానికి వివరించారు. నివాస గ్రామాలు ఈ స్థలానికి దూరంగా ఉన్నాయని వారికి వివరించారు.ప్రస్తుతం ప్రతిపాదించిన స్థలం విమానాశ్రయ నిర్మాణానికి అనువైన ప్రాంతమని కలెక్టర్ కేంద్ర బృందానికి వివరించారు. ఎయిర్‌పోర్టు నిర్మాణం అంశం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల దశాబ్దాల కల అని చెప్పారు. ఇక్కడి ప్రజలు ఉన్నతవిద్య, ఉద్యోగాల నిమిత్తం దేశ, విదేశాలకు వెళ్తున్నారన్నారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం రామాలయం, ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో బౌద్ధస్తూపం ఉన్నాయని వివరించారువిమానాశ్రయ నిర్మాణానికి కలెక్టర్ ఎంపిక చేసిన భూమి అనువుగా ఉందని ఎంపీ రఘురామ్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ఎంపిక చేసిన భూమి తిరస్కరణకు గురైందని.. మూడు రాష్ట్రాల సరిహద్దున ఉన్న భద్రాద్రి జిల్లాలో ఎయిర్‌పోర్టు నిర్మాణం ఎంతో అవసరం అని అభిప్రాయపడ్డారు. అత్యవసర సమయాల్లో బలగాల తరలింపునకు అనుకూలంగా ఉంటుందని కేంద్ర బృందానికి వివరించారుగరీబ్‌పేటలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఉన్న సానుకూల అంశాలను.. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కేంద్ర బృందానికి వివరించారు. ఎయిర్‌పోర్టు ఏర్పాటుతో మన్యం జిల్లా పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందన్నారు. స్థలాన్ని పరిశీలించిన తర్వాత కలెక్టరేట్‌లో అందరూ కలిసి సమీక్ష నిర్వహించారు. ప్రమాణాల ప్రకారం ఏఏఐ అధికారులకు వీలైనంత త్వరగా నివేదిక అందజేస్తామని.. కేంద్ర బృందం ప్రతినిధులు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**మండల విద్యాధికారి .ఏ. రాజయ్య**



కమాన్ పూర్: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుల్తానాబాద్ పట్టణానికి చెందిన వాసాల శ్రీవాణి పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు వాసాల శ్రీలత-శ్రీనివాస్ దంపతులు విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు మరియు పెన్నులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని రేపు ప్రభుత్వం నుండి ఎలాంటి ఉద్యోగాలు గాని ఉపాధి వచ్చిన మొదటి ప్రాధాన్యత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకే ఉంటుందని అలాగే ప్రభుత్వం అన్ని విధాల విద్యార్థులకు సౌకర్యాలు కలిగించిందని కావున ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని అన్నారు ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మా ఫౌండేషన్ ద్వారా ఎన్నో స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నామని దానిలో భాగంగా ఈరోజు శ్రీవాణి పుట్టినరోజు సందర్భంగా మొదటి విడతగా పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు దాతలైన వాసాల శ్రీలత-శ్రీనివాస్ దంపతులచే అందించడం జరిగిందని వారికి ప్రత్యేక అభినందనలు ఇది సుల్తానాబాద్ మండలం లో ఉన్న ప్రతి గురుకుల మరియు హైస్కూల్లో దాతల సహకారంతోటి పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వాసాల శ్రీనివాస్ పదో తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు నగదు బహుమతిని అందిస్తానని ప్రకటించారు ఈ కార్యక్రమంలో.. జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అమ్మిరి శెట్టి శారద మాట్లాడుతూ భావితరాలకు మీరే పునాదిరాళ్లని మేము విద్యను మీకు అందిస్తున్నామని దాన్ని అన్ని విధాల సద్వినియోగం చేసుకొని మంచి ఉన్నత స్థానంలో ఉండాలని ఇప్పుడు మీరు ఎలా అయితే ఈ ప్యాడ్స్ స్వీకరించారో రానున్న రోజుల్లో మీరు అలా ఇచ్చేస్తాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు అలాగే సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న మూడు హైస్కూల్లో దాదాపు 140 మంది విద్యార్థులకు పరీక్ష ప్లాట్స్ మరియు పెన్నులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగలన్నీ ఆదివారాలే...

హైదరాబాద్: సెలవులు అంటే ఉద్యోగులకే కాదు, విద్యార్థులకు కూడా ఎంతో ఇష్టం! కానీ ఏటా లిమిటెడ్‌గా వచ్చే సెలవులే వీకెండ్‌లకు పడితే మాత్రం అసలు అసంతృప్తి తథ్యం. ఇప్పుడు అదే పరిస్థితి రిపబ్లిక్ డే (జనవరి 26) విషయంలో ఎదురైంది. ఈ ఏడాది రిపబ్లిక్ డే ఆదివారం రోజుకు వచ్చింది. సాధారణంగా ఇది నేషనల్ హాలీడే అయినప్పటికీ, వీకెండ్‌కి పడిపోయిన కారణంగా ఉద్యోగులు, విద్యార్థులు ప్రత్యేక సెలవును ఆస్వాదించలేకపోతున్నారు. “సంక్రాంతి తర్వాత వచ్చే ఈ బ్రేక్ చాలా అవసరమైంది.. కానీ వారం చివరికి వచ్చేయడంతో, సెలవు అని అసలు ఫీలింగే లేదు!” అని ఐటీ ఉద్యోగులు సోషల్ మీడియాలో తమ నిరాశను వ్యక్తం చేస్తున్నారు.ఐటీ రంగంలో పని చేసే వారు వీకెండ్ హాలీడేస్‌ను స్మార్ట్‌గా ప్లాన్ చేసుకుని చిన్న ట్రిప్స్ ప్లాన్ చేసుకోవడం సాధారణం. అయితే, జనవరి 26 ఆదివారం రావడం వల్ల ఈసారి అదీ అసాధ్యమైంది.“ఒకరోజు ముందు లేదా తరువాత వచ్చుంటే నాలుగో శనివారం + ఆదివారం + రిపబ్లిక్ డే కలిపి లాంగ్ వీకెండ్ వచ్చేది” అంటూ నిరాశ వ్యక్తం చేస్తున్నారు.ఈ ఏడాది ఇదే సమస్య మార్చిలో కూడా ఎదురుకానుంది. ఉగాది (తెలుగు నూతన సంవత్సర దినోత్సవం) కూడా మార్చి 31, ఆదివారానికి వస్తోంది. అంటే ఉద్యోగులకు మరో సెలవు వృథా అయ్యిందన్న మాట. “ఏంటి బాబోయ్, ఏదైనా పెద్ద సెలవు వస్తుందనుకుంటే అది వీకెండ్‌కి పడుతుందే!” అని కొందరు మిమ్స్ పోస్ట్ చేస్తున్నారు.జనవరి 26, మార్చి 31 రెండూ వీకెండ్‌లకు వచ్చేయడంతో ఉద్యోగుల సెలవుల లెక్క తగ్గిపోతోంది. ఇకపై వచ్చే సెలవులైనా వర్కింగ్ డేస్‌లో వస్తాయా? లేకపోతే ఇవి కూడా ఇలాగే మిస్ అవుతాయా? అని ఉద్యోగులు, విద్యార్థులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఇప్పటికైతే 2025 కొత్త సంవత్సరంలో జనవరిలోనే పాఠశాలలు, కళాశాలలకు చాలా సెలవులు వచ్చాయి. జనవరి నెలలో నూతన సంవత్సరం, సంక్రాంతి, గణతంత్ర దినోత్సవం వంటి అనేక సెలవులు ఉంటాయి. 2025 జనవరి నెలలో మొత్తం 31 రోజులు ఉంటే, 8 రోజులు సెలవులు ఉంటాయి. తెలంగాణ ప్రభుత్వం జనవరి 1న నూతన సంవత్సరం సందర్భంగా సెలవు ప్రకటించింది. కాబట్టి, విద్యార్థులు, ఉద్యోగులు ఆ రోజు పాఠశాలలు ,కార్యాలయాలకు వెళ్లకుండా ఎంజాయ్ చేశారు. జనవరి 13 సోమవారం భోగి పండుగ , జనవరి 14 మంగళవారం సంక్రాంతి సెలవు పండుగ ..మరుసటి రోజు, జనవరి 15న, కనుమ పండుగకు ఐచ్ఛిక సెలవు ప్రకటించారు. మునుపటి రోజు ఆదివారం.. కాబట్టి జనవరి 12 నుండి 15 వరకు వరుసగా నాలుగు రోజులు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు వచ్చాయి. జనవరి 26 గణతంత్ర దినోత్సవం నాడు ప్రభుత్వ సెలవు దినం అవుతుంది.ఆ రోజు ఆదివారం కాబట్టి దానిని సాధారణ సెలవు దినంతో కలిపి ఉంచుతారు. జనవరిలో, 5, 12, 19, 26 తేదీలు ఆదివారాలు కాబట్టి, సాధారణ సెలవు దినం ఉంటుంది. ఈ నాలుగు రోజుల్లో విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మనం ఈ విధంగా చూస్తే, జనవరిలో సెలవులు విద్యార్థులకు, ఉద్యోగులకు బాగానే కలిసొచ్చిందని చెప్పొచ్చు.

# ఎమ్మెల్సీ ఎన్నికలపై గులాబీ మౌనం...

హైదరాబాద్‌బీ త్వరలో తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికపై.. అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. ఇక్కడి నుంచి ప్రస్తుతం కాంగ్రెస్ సీనియర్ నేత టి.జీవన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అటు బీజేపీ ఈ సీటుపై కన్నేసింది. కానీ బీఆర్‌ఎస్ మాత్రం మౌనంగా ఉంది. పార్టీ నుంచి, కేసీఆర్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో నేతలు అయోమయంలో ఉన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయింది. ఆ తర్వాత 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు రాలేదు. మూడో స్థానానికి పడిపోయింది. ఆ తర్వాత వరంగల్– నల్గొండ– ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక జరిగింది. దాంట్లోనూ బీఆర్‌ఎస్ బలపర్చిన అభ్యర్థి ఓడిపోయారు. ఈ నేపథ్యంలో.. కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ ఎమ్మెల్సీ ఎన్నిక తెరపైకి వచ్చింది. దీనిపైనా కేసీఆర్ ఎటూ తేల్చడం లేదు. పోటీ చేయబోతున్నామని గానీ.. చేయడం లేదని గానీ చెప్పడం లేదుఅటు బీజేపీ, కాంగ్రెస్ మాత్రం గ్రౌండ్ వర్క్ చేస్తున్నాయి. ఒక్క బీఆర్‌ఎస్ పార్టీనే క్షేత్రస్థాయిలో వర్క్ చేయడం లేదనే టాక్ ఉంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఆసక్తి చూపిస్తున్నారు. కానీ.. అధినేత నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో.. సైలెంట్‌గా ఉంటున్నారు. బీజేపీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా.. కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు అభ్యర్థులు క్యూకడుతున్నారు. ఈ నేపథ్యంలో అసలు కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉంటున్నారనే చర్చ పార్టీలో జరుగుతోంది.అయితే.. ఈ ఎన్నికల ప్రభావం త్వరలో జరగబోయే స్థానిక సంస్థలపై ఎన్నికలపై పడుతుందనే చర్చ బీఆర్‌ఎస్‌లో జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకవేళ ఓడిపోతే.. పంచాయతీ ఎన్నికలపై ప్రభావం చూపి.. ఆశించిన ఫలితాలు రావని గులాబీ బాస్ ఆలోచిస్తున్నట్టు నేతలు చెబుతున్నారు. కానీ.. అసలు పోటీ చేయకపోతే అస్త్ర సన్యాసం చేసినట్టు అవుతుందని కేసీఆర్ వద్ద కొందరు నేతలు అన్నట్టు తెలిసింది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోతే క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉందని.. బీఆర్‌ఎస్ సీనియర్ నేత ఒకరు చెప్పారు. ఇప్పటికే ఎమ్మెల్యేలు చేజారిపోతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తరఫున గెలిచినా పార్టీలో ఉంటారనే గ్యారంటీ లేదు. అభివృద్ధి కోసమంటూ అధికార పార్టీలో చాలామంది చేరతారు. ఇవన్నీ తెలిసినా కేసీఆర్ ఈ ఎన్నికపై ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదని కారు పార్టీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా 100 ఎమ్మెల్యే సీట్లు గెలుస్తామని కేటీఆర్ గట్టిగా చెప్పారు. కానీ ఈ ఎన్నికపై ఎందుకు భయపడుతున్నారని కాంగ్రెస్, బీజేపీ ప్రశ్నిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తే.. బీఆర్‌ఎస్ పట్టు ప్రజల్లో ఎలా ఉందో తెలుస్తుంది. పోటీ చేయకపోతే బీఆర్‌ఎస్ భయపడిందని రాజకీయ ప్రత్యర్థులు ప్రచారం చేస్తారు. అప్పుడు క్యాడర్‌లో నమ్మకం సన్నగిల్లుతుంది. ఇది పార్టీకి మరింత ప్రమాదం.ఫలితాలు ఎలా వచ్చినా పర్లేదు.. పోటీ చేయాలని మెజార్టీ నేతలు కేసీఆర్ వద్ద అన్నట్టు తెలిసింది. ఫలితాలు ఆశించిన స్థాయిలో వస్తే.. శ్రేణుల్లో ఊపు వస్తుంది. మరింత గట్టి ఫైట్ చేయొచ్చు అనే అభిప్రాయాలు వ్యక్తం చేసినట్టు సమాచారం. ఒకవేళ ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోతే.. లోపం ఎక్కడుందో సరిచేసుకునే అవకాశం ఉంటుందని నేతలు అన్నట్టు తెలిసింది. అయినా కేసీఆర్ మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. చూడాలి మరి గులాబీ దళపతి ఏ నిర్ణయం తీసుకుంటారో.

# ప్రజాప్రతినిధుల మధ్య ఫైట్...

ఖమ్మం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలకమైన ప్రాంతం భద్రాచలం నియోజకవర్గం. ఏజెన్సీ ప్రాంతంతో పాటు దక్షిణ అయోధ్యగా పిలువబడే ప్రాంతమిది. ఇలాంటి పుణ్యక్షేత్రాల్లో పోలీస్ పోస్టింగ్ ఉంటే రాజకీయ, అధికారులతో పరిచయాలు పెరుగుతాయి. దర్శనాలు చేయించి అధికారులను మచ్చిక చేసుకోవచ్చు. అక్కడ పోస్టింగ్ వస్తే చాలు.. ఉమ్మడి రాష్ట్రంలో ఎక్కడైనా కావాల్సిన పనులు చేయించుకోవచ్చు. అలాంటి పోస్టింగ్ కోసం పైరవీలు భారీగా సాగుతాయి.అయితే ఆ పైరవీలు ఇప్పుడు భద్రాచలంలో ఇద్దరునేతల మధ్య పంతాన్ని రాజేశాయి. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పొదెం వీరయ్య ఓటమి పాలైయ్యారు. బీఆర్‌ఎస్ అభ్యర్థిగా గెలిచిన డాక్టర్ తెల్లం వెంకట్రావు కొద్దిరోజులకే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అప్పటి వరకు పొదెం వీరయ్య వర్సెస్ తెల్లం వెంకట్రావుగా ఉండే రాజకీయాలు ఒక్కసారిగా.. ఒకే పార్టీలో రెండు వర్గాలుగా మారిపోయాయి. పొదెం వీరయ్యకు భట్టి విక్రమార్క అండదండలు ఉన్నాయి. కార్పొరేషన్ పదవి కూడా తెచ్చుకున్నారు. తెల్లం వెంకట్రావుకు మంత్రి పొంగులేని శ్రీనివాస్‌తో మంచి సాన్నిహిత్యం ఉంది.వీళ్లద్దరి మధ్య ఉన్న పంతానికి భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ పోస్టింగ్‌లే కొలమానంగా మారిపోయాయి. గత ప్రభుత్వంలో భద్రాచలం పోస్టింగ్ కోసం ఆర్ వెంకటేశ్వర్లు ప్రయత్నించి విఫలమయ్యారు. కొత్త ప్రభుత్వం రాగానే ఎట్టకేలకు భద్రాచలం పోస్టింగ్ తెచ్చుకున్నాడు. అయితే ఆయన బాధ్యతలు చేపట్టి నెల రోజులు కాకముందే ఆర్ వెంకటేశ్వర్లకు బదిలీ ఆర్డర్ వచ్చేసింది. ఈయన బదిలీ వెనుక పొదెం వీరయ్య హస్తం ఉందని లోకల్ టాక్. సంజీవ రావు అనే పోలీస్ ఆఫీసర్ కోసమే.. వెంకటేశ్వర్లను బదిలీ చేయించారని ప్రచారం జరిగింది. సీఐ సంజీవరావు వచ్చి ఏడాది కూడా కాలేదు. ఈయనకు కూడా బదిలీ ఉత్తర్వులు రానే వచ్చేశాయి. దీని వెనుక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వ్యూహం ఉందనే గాసిప్ బలంగా వినిపిస్తోందిసీఐ సంజీవరావు ప్లేస్‌లో బరపాటి రమేశ్ అనే పోలీస్ ఆఫీసర్‌ను తీసుకుని వచ్చారని లోకల్ గాసిప్. ములుగుకు చెందిన రమేశ్‌కు పొదెం వీరయ్య ప్రత్యర్థి అయిన సీతక్క అండదండలు ఉన్నాయన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. బదిలీ లెటర్ రాగానే రమేశ్ హుటాహుటానా భద్రాచలంలో పీఎస్‌లో రిపోర్ట్ చేశారట. అయితే ఇక్కడే ట్విస్ట్ ఉంది. పాత సీఐ సంజీవరావు బదిలీ అవ్వడానికి ఇష్టపడటం లేదట. తాను వచ్చి కనీసం ఏడాది కూడా కాలేదని అప్పుడే బదిలీ ఎలా చేస్తారంటూ స్వరం వినిపిస్తున్నాడట. ఎలాగైనా తన బదిలీ అప్పించాలంటూ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్యను రిక్వెస్ట్ చేస్తున్నారట.దీంతో కోపంతో ఊగిపోయిన పొదెం వీరయ్య.. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. తాను తీసుకొచ్చిన వ్యక్తిని ఎలా బదిలీ చేస్తారంటూ నిలదీస్తున్నారట. ఇది ముమ్మాటికి తనకే అవమానమే అంటూ అసంతృప్తి వెళ్లగక్కారట. ఇటు ఎమ్మెల్యే తెల్లం సైతం సీఐ పోస్టు పంచాయితీని మంత్రి పొంగులేటి దగ్గరకు తీసుకువెళ్లారట. మొత్తానికి భద్రాచలం టౌన్ సీఐ పోస్ట్ పంచాయితీ మంత్రుల ముందుకు వెళ్లింది. ఇక్కడ రమేశ్ సీఐగా వస్తే తెల్లం పంతం నెగ్గినట్టు.. సంజీవరావును సీఐగా కొనసాగిస్తే.. పొదెం వీరయ్యకు మాట నిలబడినట్టు.. మరి రాయయ్య ఊరిలో చెలరేగిన ఈ పోస్టింగ్ పంచాయితీని మంత్రులు ఎలా డీల్ చేస్తారో చూడాలి

# మిస్టరీగా మారిన మునీరాబాద్ మర్డర్ కేసు

హైదరాబాద్: హైదరాబాద్‌లో వరుస దారుణ హత్యలు కలకలం రేపుతున్నాయి. మహిళలపై హత్యలు నగరవాసులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తరుచుగా మహానగరంలో ఎక్కడో ఓ చోట మహిళలపై దారుణ హత్యలు జరుగుతూనే ఉన్నాయి. రెండ్రోజుల క్రితం భార్యను కిరాతకంగా హతమార్చి కుక్కర్లో ఉడికించిన ఘటన మరువకముందే? మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగిన యువతి దారుణ హత్య కలవరపెడుతోంది. బండరాళ్లతో కొట్టి, ఆపై పెట్రోల్ పోసి బాడీని తగలబెట్టడం భయానికి గురిచేస్తోంది.చనిపోయింది వివాహితే అంటున్నారు పోలీసులు. నిర్మానుష్య ప్రదేశం కాబట్టి.. ఇష్టంతోనే వచ్చి ఉంటుందని చెబుతున్నారు. మరి ఆ మహిళ ఎవరితో వచ్చినట్లు?? అక్కడి వచ్చాక ఏం జరిగింది?? పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన మర్డరా..? లేక గొడవ వల్లే హత్య జరిగిందా?? అసలు హత్య మాత్రమేనా?? లేక అత్యాచారం చేసి హత్య చేశారా?? అంటే ఇప్పటివరకూ నో ఇన్ఫర్మేషన్అతికిరాతకంగా చంపి.. డెడ్‌బాడీని గుర్తుపట్టలేనంతగా కాల్చేశారు దర్మార్గులు. ఏ ఒక్క క్లూ దొరక్కుండా చేశారు. అయితే ఆమె చేతిపై రెండు టాటూలుండటం? అదీ ఇద్దరు అబ్బాయిల పేర్లు ఉండటం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. మరి ఆ పేర్లు ఎవరివో కనుక్కునే పనిలో పడ్డారు పోలీసులు. అంతేకాదు? మృతురాలి వయస్సు కూడా 25ఏళ్ల లోపేనని అంచనా వేస్తున్నారు.ఇక ఈ మర్డర్ 2019 దిశ ఘటనను పోలి ఉంది. ఒకటి రెండు విషయాలు మినహా మాగ్జిమమ్ అదే సీన్ రిపీట్ అయ్యింది. అప్పుడూ అంతే ఓ వెటర్నరీ డాక్టర్‌ను అత్యాచారం చేసి? ఆ తర్వాత హత్య చేశారు. పోలీసులకు దొరక్కుండా నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి తగలబెట్టారు. అప్పట్లో ఆ ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఇప్పుడూ అదే తరహాలో ఓ యువతిని హతమార్చడం కలవరపెడుతోంది. ఇక ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ ఫుటేజ్‌ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. క్లూస్ టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ సాయంలో ఇప్పటికే ఆధారాలు సేకరించారు. ఎక్కడైనా మిస్సింగ్ కేసులు నమోదయ్యాయేమోనని పరిశీలిస్తున్నారు. బాధితురాలికి చెందిన కొన్ని నగలను ఘటనాస్థలంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివాహిత ఎడమ చేతికి నరేంద్ర, కుడి చేతికి శ్రీకాంత్ రోహిత్ పేరుతో టాటూలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం రిపోర్ట్ వస్తే మరిన్ని కీలక విషయాలు బయటకొస్తాయంటున్నారు. మొత్తంగా? మునీరాబాద్ మర్డర్ మిస్టరీగా మారింది. ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు వెతికే పనిలో పడ్డారు పోలీసులు.

# డబుల్ బెడ్ రూమ్ ల మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి: రెండు పడక గదుల ఇండ్ల వద్ద లబ్ధిదారులకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన పనులు మార్చి మొదటి వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని కూనారం రోడ్డు సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మ సందర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అక్కడ మౌలిక వసతుల నిర్మాణ పనుల పురోగతి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ కూనారం రోడ్డు వద్ద గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం వద్ద మౌలిక వసతుల కల్పన పనులు దాదాపు పూర్తయ్యాయని, చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదా యం వద్ద లబ్ధిదారులకు అవసరమైన విద్యుత్ సరఫరా, త్రాగు నీటి సరఫరా, డ్రైయినేజ్ పనులు వేగవంతం గా పూర్తి కావాలని, మార్చి మొదటి వారం నాటికి పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారుల కు ఇండ్లు అప్పగించేందుకు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏ.ఈ.,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన..

## రెండోసారి ఆ అరుదైన రికార్డ్..!



టీమిండియా వుమెన్స్ టీమ్ క్రికెటర్ స్మృతి మంధాన చరిత్ర సృష్టించింది. ఐసీసీ వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. గతేడాది వన్డేల్లో స్మృతి మంధాన అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడంతో ఐసీసీ.. ఆమెను బెస్ట్ వన్డే ప్లేయర్‌గా ఎంపిక చేసింది.

2024లో మంధాన 13 ఇన్నింగ్స్‌ల్లో 57.86 సగటుతో 747 పరుగులు చేసింది. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. 95 ఫోర్లతో పాటు 6 సిక్స్‌లు కొట్టింది. ఈ అత్యుత్తమ ప్రదర్శనతో టాప్ స్కోరర్‌గా నిలిచింది.

మహిళల వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో మంధాన తర్వాత లౌరా వోల్వార్ద్(697), టామీ బ్యూమోంట్(554), హీలీ మాథ్యూస్(469) ఉన్నారు.

ఐసీసీ వన్డే ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికవ్వడం స్మృతి మంధానకు ఇది రెండో సారి. 2018లోనూ ఆమెకు ఈ అవార్డు వరించింది. అంతేకాకుండా 2018, 2021లో స్మృతి మంధాన ఐసీసీ వుమెన్స్ క్రికెటర్ ఆఫ్ ఇయర్‌గా నిలిచింది. ఈ సారి కూడా ఐసీసీ వుమెన్స్ ప్లేయర్ ఆఫ్ ది అవార్డ్ రేసులో మంధాన ఉంది.

స్మృతి మంధాన అసాధారణ ప్రదర్శనతో ఐసీసీ మహిళల ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానంలో నిలిచిన భారత్.. మహిళల వన్డే ప్రపంచకప్ 2025కు అర్హత సాధించింది. ఈ ఛాంపియన్‌షిప్‌లో మంధాన 24 ఇన్నింగ్స్‌ల్లో 1358 పరుగులు చేసింది.

మంధాన సూపర్ బ్యాటింగ్‌తో సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 3-0తో గెలుచుకుంది. అక్టోబర్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ సాధించింది. డిసెంబర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 105 పరుగులతో రాణించింది. ఈ అద్భుత ప్రదర్శన కారణంగా మంధానను ఐసీసీ బెస్ట్ ప్లేయర్‌గా ఎంపిక చేసింది.

# జస్‌ప్రీత్ బుమ్రానే నెం. 1 టెస్ట్ క్రికెటర్ - ఐసిసి




జస్‌ప్రీత్ బుమ్రా మరోసారి వార్తల్లోకెక్కాడు. 2024 ఏడాదిలో టెస్ట్ క్రికెట్‌లో పర్‌ఫార్మెన్స్ ఇరగదీసిన క్రికెటర్‌గా ఐసిసి బుమ్రా పేరును ప్రకటించింది.

ఐసిసి జస్‌ప్రీత్ బుమ్రాను టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ 2024 గా ప్రకటిస్తూ అన్ని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో పోస్టులు చేసింది. ఈ అవార్డ్ అందుకున్న తొలి ఇండియన్ పేస్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రానే కావడం మరో హైలైట్.

2024 లో జస్‌ప్రీత్ బుమ్రా బంతితో మ్యాజిక్ చేశాడు. టెస్ట్ క్రికెట్‌లో మెరుగైన రేటింగ్‌తో అత్యధిక వికెట్స్ తీసి బౌలర్లలో తనే నెంబర్ 1 అనిపించుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన బార్డర్ గవాస్కర్ ట్రోఫీలోనే బుమ్రా 32 వికెట్లు పడగొట్టి ఆసిస్ ఆటగాళ్లను కంగారు పెట్టాడు. ఈ రేసులో ఇంగ్లాండ్ ఆటగాళ్లు జో రూట్, హ్యారీ బ్రూక్, శ్రీలంక క్రికెటర్ కమిండు మెండిస్ వంటి ఆటగాళ్లు బుమ్రా కంటే వెనుకబడిపోయారు. ఆ టాప్ క్రికెటర్స్‌ను వెనక్కు నెడుతూ 2024 లో మెరుగైన పర్‌ఫార్మెన్స్ అందించిన టెస్ట్ క్రికెటర్‌గా ఐసిసి టెస్ట్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్ సొంతం చేసుకున్నాడు.

# ఐసీసీ టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా జస్‌ప్రీత్ బుమ్రా



భారత స్టార్ పేసర్ జస్‌ప్రీత్‌ను ప్రతిష్టాత్మక ఐసీసీ అవార్డు వరించింది. 2024 సంవత్సరానికిగాను టెస్టు క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు అతను ఎంపికయ్యాడు.

గతేడాది టెస్టుల్లో బుమ్రా అద్భుతమైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. 13 మ్యాచ్‌ల్లో 71 వికెట్లు పడగొట్టాడు. ఈ క్రమంలోనే 2024లో సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు.

వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా స్మృతి మంధాన

భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన 2024 సంవత్సరానికిగాను వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకుంది. లారా వోల్వార్ట్ (దక్షిణాఫ్రికా), చమరి ఆటపట్టు (శ్రీలంక), అన్నాబెల్ సదర్లాండ్ (ఆస్ట్రేలియా)తో పోటీపడి ఈ అవార్డును సొంతం చేసుకుంది. 28 ఏళ్ల మంధాన ఈ ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకోవడం ఇది రెండోసారి. 2018లో మొదటిసారిగా వన్డే క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికైంది. ఈ క్రమంలోనే మహిళల క్రికెట్‌లో సుజీ బేట్స్ (న్యూజిలాండ్) తర్వాత రెండోసారి ఈ అవార్డు అందుకున్న రెండో ప్లేయర్‌గా స్మృతి మంధాన నిలిచింది. మంధాన 2018, 2021 సంవత్సరాల్లో ఉమెన్స్ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డును సొంతం చేసుకుంది. భారత వైస్ కెప్టెన్‌గా ఉన్న మంధాన గతేడాది వన్డేల్లో అదరగొట్టింది. 13 మ్యాచ్‌ల్లో 57.46 సగటుతో 747 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా నిలిచింది. ఇందులో నాలుగు సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలున్నాయి.

# మూడో T20కి పాండ్యా ఔట్.. షమీ ఎంట్రీ.. తుది జట్టు ఇదే..!



ఇంగ్లండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టీ20ల సిరీస్‌లో భారత్ సత్తా చాటుతోంది. వరుసగా రెండు మ్యాచుల విజయంతో 2-0 లీడ్‌తో మంచి జోష్‌లో ఉంది. ఇక మూడో టీ20 మ్యాచ్ కోసం టీమిండియా సిద్ధమవుతోంది.

మంగళవారం (28-01-2025) గుజరాత్‌లోని రాజ్‌కోట్ వేదికగా మూడో టీ20 జరగనుంది.

ఇప్పటికే టీమ్ ప్లేయర్లంతా రాజ్‌కోట్ స్టేడియంకు చేరుకున్నారు. స్థానిక హోటల్లో టీమిండియాకు ఘన స్వాగతం పలికారు. నేడు రాజ్‌కోట్ గ్రౌండ్లో ప్రాక్టీస్ మొదలుపెట్టారు.

సిరీస్‌పై గురి..

కోల్‌కతాలో జరిగిన తొలి టీ20లో ఈజీగా గెలిచిన టీమిండియా.. రెండో మ్యాచ్‌లో కాస్త తడబడింది. రెండో టీ20లో తిలక్ వర్మ అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు విజయాన్ని అందించాడు. ఇదే జోరులో మూడో టీ20 గెలిచి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని టీమిండియా భావిస్తోంది. తద్వారా బెంచ్ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనేది టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచనగా తెలుస్తోంది.

తుది జట్టులో మార్పులు..

రెండో టీ20లో రెండు మార్పులతో బరిలోకి దిగిన టీమిండియా, మూడో టీ20లో కూడా కొన్ని మార్పులు చేసే అవకాశం ఉంది. మూడో టీ20 నుంచి హార్దిక్ పాండ్యాకు విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నేపథ్యంలో హార్దిక్ పాండ్యా వర్క్‌లోడ్‌పై బీసీసీఐ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే హార్దిక్‌కు విశ్రాంతి ఇచ్చి.. అతని స్థానంలో మరో ఆల్‌రౌండర్ శివమ్ దూబే జట్టులోకి తీసుకునే అవకాశం ఉంది.

ఈసారైనా షమీ ఆడతాడా..?

రెండో టీ20లో నలుగురు స్పిన్నర్లతో ఆడిన టీమిండియా.. రాజ్‌కోట్‌లో ముగ్గురు స్పిన్నర్లతో ఆడనుంది. రవి బిష్ణోయ్ స్థానంలో మహమ్మద్ షమీ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. 14 నెలల సుదీర్ఘ విరామం తర్వాత భారత జట్టులోకి వచ్చిన షమీ.. తుది జట్టులో చోటు కోసం వేచి చూస్తున్నాడు. మూడో టీ20లో అతను బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే గాయంతో నితీష్ కుమార్ రెడ్డి ఈ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. వెన్ను నొప్పితో రింకూ సింగ్ మూడో టీ20కి అందుబాటులో లేడు. వీరి స్థానాల్లో వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్ రెండో టీ20 ఆడారు. సుందర్ రాణించినా.. ధ్రువ్ జురెల్ దారుణంగా విఫలమయ్యాడు.

కసితో ఆడనున్న ఇంగ్లాండ్..

మరోవైపు తొలి టీ20లో దారుణంగా విఫలమైన ఇంగ్లండ్ రెండో టీ20లో తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. ఈ మ్యాచ్‌లో ఓడినా ఇంగ్లండ్ సమష్టిగా రాణించింది. ఇదే జోరును మూడో టీ20లో కనబర్చి విజయంతో పాటు సిరీస్‌లో నిలవాలనుకుంటుంది. ఈ మ్యాచ్ కూడా హోరాహోరీగా సాగే అవకాశం ఉంది.

భారత తుది జట్టు(అంచనా):

సంజూ శాంసన్(కీపర్), అభిషేక్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తీ.

# మూడో టీ20కి టీమిండియా ప్లేయింగ్ 11..




ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్‌ను గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది టీమిండియా. తొలి రెండు టీ20ల్లో విజయాలు సాధించి ఐదు మ్యాచుల సిరీస్‌లో 2-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.

దీంతో సౌరాష్ట్ర క్రికెట్ స్టేడియంలో జరగనున్న మూడో టీ20 సిరీస్ భారత్‌కు కీలకంగా మారింది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సిరీస్ సూర్య సేన సొంతం అవుతుంది. మంగళవారం జరిగే ఈ మ్యాచ్ కోసం మన జట్టు ఆటగాళ్లు సిద్ధమవుతున్నారు. మరోమారు ఇంగ్లీష్ టీమ్‌ను ఓ పట్టు పట్టాలని చూస్తున్నారు. ఈ నేపథ్యంలో మూడో మ్యాచ్‌లో మన ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం..

2 మార్పులతో..

మొదటి రెండు టీ20ల్లో ఆడిన ఆటగాళ్లతోనే దాదాపుగా మూడో మ్యాచ్‌లోనూ బరిలోకి దిగాలని చూస్తోంది భారత్. అయితే ఒకట్రెండు మార్పులు చోటు చేసుకోవడం స్పష్టంగా కనిపిస్తోంది. బ్యాటింగ్ రాక్షసుడు రమణ్‌దీప్ సింగ్ రీఎంట్రీ ఖాయమని వినిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో ఓపెనర్లుగా సంజూ శాంసన్-అభిషేక్ శర్మ జోడీనే ఉంటారు. ఫస్ట్ డౌన్‌లో హైదరాబాదీ తిలక్ వర్మ, సెకండ్ డౌన్‌లో సారథి సూర్యకుమార్ యాదవ్ దిగుతారు. ఆ తర్వాత ఆల్‌రౌండర్లు హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ బ్యాట్ పట్టి బరిలోకి దిగుతారు.

రీఎంట్రీ పక్కా!

పేస్ ఆల్‌రౌండర్‌గా రమణ్‌దీప్ సింగ్‌ను ఆడించడం ఖాయంగా కనిపిస్తోంది. వికెట్లు తీయడంతో పాటు భారీ సిక్సులు బాదడంలో ఈ పంజాబ్ పుత్తర్ సిద్ధహస్తుడు. గత కొన్ని నెలలుగా అతడు జట్టుకు దూరంగా ఉంటున్నాడు. దీంతో ఈసారి అతడు ఎలా ఆడతాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. రమణ్‌దీప్‌కు అవకాశం ఇవ్వాలని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందట. ఒకవేళ పిచ్‌లో చేంజెస్ కనిపిస్తే వెటరన్ స్పీడ్‌స్టర్ మహ్మద్ షమీని ఫిట్‌నెస్ బట్టి బరిలోకి దింపొచ్చు. అయితే రమణ్‌దీప్ స్పెషలిస్ట్ బ్యాటర్, మీడియం పేసర్ కావడంతో అతడ్ని ఆడించే అవకాశాలు మెండుగా ఉన్నాయని అంటున్నారు. ఇక, ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు చూసుకుంటాడు. ప్రధాన స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్ ఆడటం ఖాయం.

భారత జట్టు (అంచనా)

సంజూ శాంసన్ (వికెట్ కీపర్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (సారథి), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రమణ్‌దీప్ సింగ్/మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి.

# దేశంలోనే అతిపెద్ద స్టేడియం..

## 60 ఎకరాల్లో 800 కోట్లతో..



అమరావతిలోని స్పోర్ట్స్ సిటీలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం రాబోతోందని ఆ మధ్య ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పేర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయమై ఆయన మరోసారి మాట్లాడారు. దేశంలోనే అతి పెద్ద క్రికెట్ స్టేడియాన్ని అమరావతిలో నిర్మించాలని నిర్ణయించిన్నట్లు వెల్లడించారు. స్పోర్ట్స్ సిటీలోనే నిర్మించాలని ప్రణాళిక రచించినట్లు పేర్కొన్నారు. ఈ భారీ స్టేడియం నిర్మాణం కోసం అరవై ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పిన ఆయన.. నిర్మాణం కోసం రూ.800 కోట్లు ఖర్చు చేయబోతున్నట్లు తెలిపారు. దేశంలో అతి పెద్ద క్రికెట్ స్టేడియం 1.10 లక్షల సిటింగ్ సామర్థ్యంతో అహ్మదాబాద్ లో ఉంది. ఇప్పుడు దానికి మించేలా 1.25 లక్షల సీటింగ్ కెపాసిటీతో నిర్మించాలని అనుకుంటున్నట్లు శివనాథ్ అన్నారు. ఈ స్టేడియం కోసం బీసీసీఐ నుంచి కొంత ఆర్థిక సాయం, స్థానికంగా మరి కొంత ఆర్థిక సాయం సమీకరిస్తామని చెప్పారు.

“రాష్ట్రంలో క్రికెట్ కోసం ప్రత్యేకంగా మూడు అకాడమీలు ఏర్పాటు చేయనున్నాం. విజయవాడ, ఉత్తరాంధ్ర, రాయలసీమలో ఈ అకాడమీలు ఏర్పాటు చేసి, వాటి నిర్వహణ కోసం రాబిన్ సింగ్, మిథాలీ రాజ్‌లను ఎంపిక చేస్తాం. అమరావతిలో 2029 జాతీయ క్రీడలను నిర్వహించడానికి బిడ్‌లు వేస్తాం. వచ్చే రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్ నుంచి ఐపీఎల్‌కు కనీసం 15 మంది ఎంపిక కావాలన్న లక్ష్యంతో పని చేస్తాం. ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణ కోసం విశాఖ స్టేడియాన్ని ఆధునీకరిస్తాం” అని శివనాథ్ పేర్కొన్నారు.

# పాక్ గడ్డపై వెస్టిండీస్ చారిత్రాత్మక విజయం..

## 35 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి



పాకిస్థాన్ తో జరిగిన రెండో టెస్ట్ లో వెస్టిండీస్ ఘన విజయం సాధించింది. ముల్తాన్ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్ లో ఏకంగా 120 పరుగులు తేడాతో గెలుపొందింది.

ఈ విజయంతో టెస్ట్ సిరీస్ ను 1-1 తేడాతో సమం చేసింది. గత 35 ఏళ్లలో పాక్ గడ్డపై వెస్టిండీస్ ఓ టెస్ట్ మ్యాచ్ లో గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో చివరిసారిగా 1990 నవంబర్ లో వెస్టిండీస్.. పాక్ గడ్డపై విజయం సాధించింది.

255 పరుగుల లక్ష్య ఛేదనకు బరిలోకి దిగిన పాక్.. 133 పరుగులకే ఆలౌటైంది. స్పిన్నర్లు జోమెల్ వారికన్ (5/27), కెవిన్ సింక్లెయిర్ (3/61), గుడకేశ్ మోటీ (2/35) చెలరేగి ఆడటంతో పాకిస్థాన్ కుప్పకూలిపోయింది.ఓవర్ నైట్ స్కోర్ 4/76తో మూడో రోజు ఆట ప్రారంభించిన పాక్.. తొలి సెషన్‌లోనే మిగిలిన 6 వికెట్లను కోల్పోయింది. దీంతో మ్యాచ్ కొద్ది నిమిషాల్లోనే ముగిసింది.

పాకిస్థాన్ సెకెండ్ ఇన్నింగ్స్‌లో బాబర్ ఆజమ్ (31) టాప్ స్కోరర్. మొహమ్మద్ రిజ్వాన్ (25), కమ్రాన్ గులామ్ (19), సౌద్ షకీల్ (13), సల్మాన్ అఘా (15) నిరాశపరిచారు. తకుముందు విండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 244 పరుగులకు ఆలౌటైంది. పాక్ బౌలర్లలో సాజిద్ ఖాన్, నౌమన్ అలీ తలో నాలుగు వికెట్లు తీయగా.. కషిఫ్ అలీ, అబ్రార్ అహ్మద్ చెరో వికెట్ పడగొట్టారు.

విండీస్ తొలి ఇన్నింగ్స్ లో 163 పరుగులకే ఆలౌట్ అవ్వగా.. పాకిస్థాన్ 154 పరుగులకే కుప్పకూలింది. మొత్తంగా ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ స్పిన్నర్ నౌమన్ అలీ 10 వికెట్లు తీయగా.. విండీస్ స్పిన్నర్ వారికన్ 9 వికెట్లు తీశాడు. మొత్తం మ్యాచ్ లో పేసర్లకు నాలుగు వికెట్లు మాత్రమే దక్కగా.. మిగతా 36 వికెట్లను స్పిన్నర్లే తీశారు. రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో కలిపి 19 వికెట్లు తీసిన వెస్టిండీస్ స్పిన్నర్ జోమెల్ వారికన్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.

# ఆర్‌సీబీ వల్లే డివిలియర్స్ ఐపీఎల్ టైటిల్

## గెలవలేదు: సంజయ్ మంజ్రేకర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం, మిస్టర్ 360 ఏబీ డివిలియర్స్ సరైన ఫ్రాంచైజీకి ఆడలేదని భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), ఢిల్లీ డేర్ డేవిల్స్‌ల కారణంగానే డివిలియర్స్ ఐపీఎల్ టైటిల్ అందుకోలేకపోయాడని అభిప్రాయపడ్డాడు. ఈ రెండు జట్లు డివిలియర్స్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేదని చెప్పాడు.

ఏబీ డివిలియర్స్‌కు భారత్‌లో విపరీతమైన క్రేజ్ ఉంది. భారత అభిమానులు ఆదరించే అతి తక్కువ విదేశీ ఆటగాళ్లలో డివిలియర్స్ ఒకడు. 360 ఆటతో అభిమానుల మనసులను గెలుచుకున్న డివిలియర్స్.. ఐపీఎల్‌లో ఎన్నో విన్యాసాలు చేశాడు. ఐపీఎల్ ఆరంభంలోనే ఢిల్లీ డేర్‌డేవిల్స్(ఢిల్లీ క్యాపిటల్స్)కు ప్రాతినిధ్యం వహించిన ఏబీ డివిలియర్స్.. ఆ తర్వాత ఆర్‌సీబీకి ఆడాడు. దాదాపు 11 ఏళ్ల పాటు ఆ జట్టులోనే కొనసాగి రిటైర్మెంట్ ప్రకటించాడు. ఐపీఎల్‌లో 184 మ్యాచ్‌లు ఆడి 39.71 సగటు, 151.69 స్ట్రైక్‌రేట్‌తో 5,162 పరుగులు చేశాడు. ఇందులో 3 శతకాలతో పాటు 40 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కానీ ఐపీఎల్ టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.

తాజాగా ఐపీఎల్ అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన సంజయ్ మంజ్రేకర్.. డివిలియర్స్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డివిలియర్స్‌ను ఆర్‌సీబీ, ఢిల్లీ సరిగ్గా వాడుకోలేదని చెప్పాడు.

‘మిస్టర్ 360గా ఏబీ డివిలియర్స్‌ను సూర్యకుమార్ యాదవ్ డామినేట్ చేశాడు. మ్యాచ్ విన్నింగ్ ఇంపాక్ట్ పరంగా ఏబీడీ కంటే సూర్యనే బాగా రాణించాడు.

డివిలియర్స్ అద్భుతమైన ఆటగాడు. టెస్ట్‌ల్లో అతని యావరేజ్ 50. వన్డేల్లో 53గా ఉంది. కానీ టీ20 క్రికెట్‌లో మాత్రం అతని సగటు తక్కువగా ఉంది.

ఎన్నో శక్తి సామర్థ్యాలు అతనికి ఉన్నాయి. కానీ ఐపీఎల్‌లో అందుకు తగ్గట్టుగా అతన్ని ఉపయోగించుకోలేదు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఇంకా ముందు ఆడించాల్సింది. డివిలియర్స్ సరైన జట్టుకు ఆడలేదు. ఇతర జట్లకు ఆడి ఉంటే ఏబీ డివిలియర్స్ గొప్ప తనాన్ని మనం చూసేవాళ్లం.’అని సంజయ్ మంజ్రేకర్ చెప్పుకొచ్చాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**